





# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 240 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 7 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :240 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 7 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భారీ యూనిట్..

# మే 8న మంత్రి లోకేశ్ భూమిపూజ

- రూ.5001 కోట్లతో ఎల్జీ ప్లాంట్... 2000 ఉద్యోగాలు
- ఆరేళ్లలో దశలవారీగా యూనిట్ నిర్మాణం, రూ.839 కోట్లతో 5 అనుబంధ పరిశ్రమలు
- ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. అంతర్జాతీయ గృహోపకరణాల తయారీ దిగ్గజం ఎల్జీ ఎలక్ట్రానిక్స్, తిరుపతి సమీపంలోని శ్రీసిటీలో భారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ నూతన ప్లాంట్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మే 8న భూమిపూజ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే ఆరేళ్లలో వివిధ దశల్లో మొత్తం రూ.5,001 కోట్ల పెట్టుబడి పెట్టాలని, తద్వారా సుమారు 2,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని ఎల్జీ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.ఎల్జీ సంస్థ శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్‌లో ప్రధానంగా ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్‌లతో పాటు ఇతర అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయనుంది. అంతేకాకుండా, ఉత్పత్తులకు అవసరమైన కంప్రెసర్, మోటార్ కంప్రెసర్, హీట్ ఎక్స్ఛేంజర్ వంటి కీలక విడిభాగాలను కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే తయారుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రధాన యూనిట్‌తో పాటు, రూ.839 కోట్ల వ్యయంతో మరో ఐదు అనుబంధ యూనిట్లను కూడా రానున్న ఆరేళ్లలో నెలకొల్పనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ లో ఎల్జీ కంపెనీ ప్రతినిధుల బృందంతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలను వారికి వివరించారు. ప్రభుత్వ చొరవ, కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సానుకూలంగా స్పందించిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్, రాష్ట్రంలో తమ యూనిట్‌ను స్థాపించేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, రాయితీలను కేవలం ఐదు నెలల వ్యవధిలోనే ప్రభుత్వం మంజూరు చేయడం విశేషం. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గత 11 నెలల్లో వివిధ సంస్థలతో సుమారు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు) కుదిరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించాయి. ఇటీవల

వివరాలు 2లో..



గాలి జనార్ధన్ రెడ్డి సహా దోషులందరికీ

# 7 ఏళ్ల జైలు శిక్ష

### ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి దోషి: సబితా ఇంద్రారెడ్డి నిర్దోషి

- ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు
- గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కృపానందంలకు విముక్తి
- 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం వెలువడిన తీర్పు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమాల కేసుకు సంబంధించి నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తన తుది తీర్పును వెలువరించింది. సుమారు 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ ప్రక్రియ అనంతరం న్యాయస్థానం ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గాలి జనార్ధన్‌రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి (ఓఎంసీ ఎండీ), గాలి జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత

వివరాలు 2లో..

శ్రీవారి మెట్టు మార్గంలో

# భక్తులకు మరిన్ని సౌకర్యాలు

- శ్రీవారి మెట్టు మార్గంలో భక్తుల ఇబ్బందులపై టీటీడీ ఈవో శ్యామలరావు క్షేత్రస్థాయి తనిఖీ
- టోకెన్ల జారీలో అసౌకర్యం, ఆటో డ్రైవర్ల తీరుపై ప్రధానంగా దృష్టి సారించిన ఈవో
- భక్తులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని ఈవో స్పష్టీకరణ
- తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు బస్సుల సంఖ్య, టోకెన్ కౌంటర్ల పెంపు పరిశీలన
- సౌకర్యాల మెరుగుదలకు భక్తుల నుంచి అభిప్రాయ సేకరణకు నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారిని కాలినడకన దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం శ్రీవారి మెట్టు మార్గంలో వసతులను మరింతగా మెరుగుపరుస్తామని టీటీడీ ఈవో జె. శ్యామలరావు భరోసా ఇచ్చారు. ఈ మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు పొందేందుకు భక్తులు పడుతున్న ఇబ్బందులు, ఆటో డ్రైవర్ల నుంచి ఎదురవుతున్న అసౌకర్యంపై అందిన సమాచారం మేరకు ఆయన నేడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. ఈ తనిఖీలలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మాట్లాడుతూ, శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్ల కోసం భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆటో డ్రైవర్ల నుంచి కూడా సరైన సహకారం లభించడం లేదని, వారు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను

వివరాలు 2లో..

## ఉగ్రదాడి గురించి మోదీకి 3 రోజుల ముందే తెలుసు..

### అందుకే కశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నారు

- ఇంటెలిజెన్స్ నివేదిక అందినప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదన్న ఖర్గే
- ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ
- ఖర్గేని ఆధునిక మీర్ జాఫర్ గా అభివర్ణించిన కేశవన్

వివరాలు 2లో..



## పహల్గామ్‌పై అంతకుమించి

# ఏమీ ఉండదు..!



- ఐరాస భద్రతా మండలి సమావేశంపై శశిథరూర్ కీలక వ్యాఖ్యలు
- భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐరాస భద్రతా మండలి రహస్య భేటీ
- సమావేశం ఫలితంపై కాంగ్రెస్ నేత శశి థరూర్ విశ్లేషణ
- నిర్దిష్ట తీర్మానాలేవీ ఆమోదం పొందవని అంచనా
- చైనా, ఇతర దేశాల వైఖరే ఇందుకు కారణమని వెల్లడి

వివరాలు 2లో..

## రోడ్డు యాక్సిడెంట్ బాధితులకు ఫ్రీ ట్రీట్మెంట్..

### రూ.లక్షన్నర వరకు క్యాష్ లెస్..

- రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్యం... నేటి నుంచి అమలు
- రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం చేయూత
- కేంద్ర రహదారుల రవాణాశాఖ నోటిఫికేషన్
- గరిష్ఠంగా ఏడు రోజుల పాటు ఉచిత చికిత్స

వివరాలు 2లో..



## మాకేదన్నా జరిగితే అక్కడ ఎవరూ మిగలరు

### పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు

- భారత్‌పై పాక్ రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- దాడి చేస్తే చరిత్రలో నిలిచిపోయే జవాబు చెబుతామన్న ఆసిఫ్
- మోదీని నెతన్యాహుతో పోలుస్తూ విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నానాటికీ తీవ్రమవుతున్న నేపథ్యంలో, పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశ భద్రతకు ఏమాత్రం ముప్పు వాటిల్లినా, లేదా భారత్ తమపై దాడికి పాల్పడినా చరిత్రలో నిలిచిపోయేలా తీవ్రంగా ప్రతిస్పందిస్తామని, ఆ తర్వాత ఎవరూ మిగలరని

వివరాలు 2లో..

## దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

- చంద్రబాబు, పవన్ కృషితో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమన్న శ్రీదేవి
- అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టు సాకారమవుతున్నాయని వెల్లడి
- జగన్ పాలనలో అమరావతి విధ్వంసం, దోపిడీ జరిగిందని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతి దేశంలోనే అత్యుత్తమంగా రూపుదిద్దుకోనుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..



## గంటా శ్రీనివాస్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తప్పిన ప్రమాదం

- కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన సభా వేదిక కూలిన ఘటన
- ఫోటోల కోసం కార్యకర్తలు, స్థానికులు ఎగబడటంతో అపశ్రుతి
- మంత్రి, ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్న వైనం

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి శాసన సభ్యుడు గంటా శ్రీనివాసరావు విశాఖపట్నం జిల్లాలో జరిగిన ఒక ప్రమాదంలో సురక్షితంగా బయటపడ్డారు. పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో

వివరాలు 2లో..



## లండన్ లో తీవ్రంగా గాయపడ్డ సుజనా చౌదరి... హైదరాబాద్ తరలింపు

- లండన్ లో బాత్రూమ్ లో జారిపడ్డ సుజనా చౌదరి
- అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ కు తరలింపు
- ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుజనా చౌదరి

వివరాలు 2లో..



## మాక్ డ్రిల్... మూడు కేటగిరీలుగా విభజన...

# రెండో కేటగిరీలో హైదరాబాద్, వైజాగ్

- నేడు దేశ వ్యాప్తంగా 244 జిల్లాల్లో సివిల్ మాక్ డ్రిల్
- డిఫెన్స్, అణు విద్యుత్ కేంద్రాలు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి
- కీలక సమీక్ష నిర్వహించిన కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్

**పెన్ పవర్ డెస్క్:**పహెల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అత్యవసర సమయాల్లో పౌరులు ఎలా స్పందించాలనే దానిపై అవగాహన కల్పించి, వారిని సమాయత్తపరిచేందుకు దేశవ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రేపు ఈ కసరత్తు జరగనుంది. ఇందుకు సంబంధించి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ముందస్తు సూచనలేనా?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలు చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందు ఉంచుతున్నారు. ఒకరకంగా ప్రజలకు ఉన్న పరిస్థితి చెప్పి తాను ఏం చేయాలో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తీలు కట్టడానికే ఎక్కువ నిధులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అన్నారు. జీతభత్యాలు చెల్లించాలి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛను చెల్లించాలి. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి వెళ్లిందని, తాము వాటిని సెట్ చేయడం సవాల్ గా మారిందని చెబుతూనే మరొక వైపు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలా? వద్దా? అని ప్రశ్నిస్తున్నారు. అంటే ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితి తనను ఎంత మాత్రం ముందుకు అడుగు కూడా పడనివ్వడం లేదన్నారు.

కాళ్లకు అడ్డంపడే వారు.

దీంతో పాటు ప్రతి సంక్షేమ పథకం అమలు చేయాలంటే సంక్లిష్టంగానే మారింది. ఇక్కడ కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటంతో సహకారం అందడంలోనూ అనుమానమే. అనుమానమే కాదు.. ఎలాంటి సాయం రాదు. మరొక వైపు భూములు విక్రయించి పథకాలను అమలు చేయడంతో పాటు ప్రధాన సమస్యలను తీర్చాలన్నా కాళ్లకు అడ్డం పడే వారు ఎక్కువయ్యారు. బీఆర్ఎస్ కోరుకునేది అదే. కేసీఆర్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కాంగ్రెస్ ఫెయిల్.. ఫెయిల్ అంటూ చేసిన నినాదం వెనక ఇదేనని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఫెయిల్ అనే ముద్ర వేయడానికి కారు పార్టీ ప్రయత్నం చేస్తుంది. ప్రజలు కూడా దానిని విశ్వసించే అవకాశముంది.

సంక్షేమ పథకాలను ...

అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. మరొక వైపు సంక్షేమ పథకాలు ఏవీ ఆపడం లేదు. పైగా సన్న బియ్యం వంటి పథకాలను కూడా ప్రవేశపెట్టి మరింత ఆర్థిక భారాన్ని ఖజానాపై మోపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సహజంగా ఉద్యోగులు తమ డిమాండ్లను కూడా నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. అందులో భాగంగానే ఆర్టీసీ కార్మికుల సమ్మె కు నోటీసులు ఇచ్చారు. వారు విరమించుకున్నా తాత్కాలిక వాయిదాననే ప్రకటించారుక. భవిష్యత్ లో ఉద్యోగ సంఘాలు కూడా ఆందోళనకు దిగే అవకాశముంది. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మిగిలిన హామీలను కూడా అమలు చేయాలని విపక్ష పార్టీల నుంచి వత్తిడి ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా రేవంత్ రెడ్డి ప్రజలతో పాటు వివిధ ఉద్యోగ సంఘాలకు కూడా వాస్తవ పరిస్థితులను చెబుతున్నారు. మరి ప్రజలు ఏ రకంగా దీనిని స్వీకరిస్తారన్నది చూడాలి. ం

## మాకేదన్నా జరిగితే అక్కడ ఎవరూ మిగలరు

- మొదటి పేజీ తరువాయి

ఆయన హెచ్చరించారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న పలు చర్యలతో, ముఖ్యంగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మంత్రులు తరచూ భారత్ ఎప్పుడైనా దాడి చేయవచ్చంటూ నిఘా వర్గాల సమాచారం ఉందని చెబుతున్నారు.

సమా టీవీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ, "మా భద్రతకు ముప్పు వాటిల్లితే, మేం పూర్తిస్థాయి దూకుడుతో పోరాడతాం. మాకేదన్నా జరిగితే, అక్కడ (భారత్ లో) మరెవరూ ఉండరు" అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని భారత్ ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. నిషేధిత టీటీపీ (తహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్థాన్), బీఎల్ఏ (బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ) సంస్థలు భారత్‌కు కిరాయి సైనికులుగా, ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. "మా సరిహద్దులకు ఇరువైపులా శత్రువులు ఉన్నారు" అని ఆయన పేర్కొన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పోల్చిన ఆసిఫ్, ఇద్దరూ అహంకార పూరిత వ్యక్తులని ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రమాదకరమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకవేళ యుద్ధం ప్రారంభమైతే అది నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వరకే పరిమితం కాకపోవచ్చని, దాన్ని అదుపు చేయడం సాధ్యం కాదని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. "నెతన్యాహు అడుగుజాడల్లో నడుస్తూ మోదీ ఏదైనా తొందరపాటు చర్య తీసుకుంటే, పాకిస్థాన్ ప్రతిస్పందన చరిత్ర గుర్తుంచుకునేలా ఉంటుంది," అని ఆయన హెచ్చరించారు.1961 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇది ఒక యుద్ధ చర్య అని అభివర్ణించారు. "మా నీటిని ఆపడానికి భారత్ ఏదైనా నిర్మాణం చేపడితే, దాన్ని ధ్వంసం చేస్తాం. నీరు మాకు లక్ష్మణ రేఖ లాంటిది. భవిష్యత్ యుద్ధాలు నీటి కోసమే జరుగుతాయి," అని ఆసిఫ్ తెలిపారు. మే నెలాఖరు నాటికి నదులు, కాలువల్లో నీటి ప్రవాహం పెరిగిందని ఆయన అన్నారు.సోమవారం కూడా ఆసిఫ్ మాట్లాడుతూ, కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి భారత్ ఎప్పుడైనా సైనిక దాడికి పాల్పడవచ్చని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీ ఈ ప్రాంతాన్ని అణుయుద్ధం అంచుకు నెట్టేస్తున్నారని, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్‌లలో ఉగ్రవాదంలో న్యూఢిల్లీ ప్రమేయం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ, "నియంత్రణ రేఖ వెంబడి భారత్ ఎప్పుడైనా దాడి చేయవచ్చని నివేదికలున్నాయి. న్యూఢిల్లీకి తగిన రీతిలో సమాధానం ఇస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.గతవారం, పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి అత్తా తరార్ కూడా భారత్ నుంచి దాడి జరగవచ్చనే భయంతో రాబోయే 24-36 గంటలు కీలకమని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయం గడిచిపోయినా భారత్ నుంచి ఎలాంటి చర్యలు లేవు. మరోవైపు, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ సోమవారం మాట్లాడుతూ, తమ ప్రజల జాతీయ ప్రతిష్ఠ, శ్రేయస్సును కాపాడేందుకు పూర్తి బలంతో ప్రతిస్పందిస్తామని పునరుద్ఘాటించారు.

## గాలి జనార్ధన్ రెడ్డి సహా దోషులందరికీ 7 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

సహాయకుడు కె.మెఫజ్ అలీఖాన్, అప్పటి గనుల శాఖ డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌తో పాటు ఓఎంసీ కంపెనీని కూడా న్యాయస్థానం దోషులుగా నిర్ధారించింది. వీరందరికీ ఏడేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ సీబీఐ కోర్టు తీర్పు చెప్పింది. మరోవైపు, ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి న్యాయస్థానం ఊరట కల్పించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ సీబీఐ కోర్టు తీర్పును వెలువరించింది. వీరిపై మోపిన అభియోగాలు నిరూపితం కాలేదని న్యాయస్థానం పేర్కొన్నట్లు సమాచారం.ఈ కేసులో ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్‌రెడ్డి, ఏ3గా వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ కంపెనీ, ఏ7గా కె.మెఫజ్ అలీఖాన్ దోషులుగా తేలారు. కాగా, ఏ8గా ఉన్న కృపానందం, ఏ9గా ఉన్న సబితా ఇంద్రారెడ్డి నిర్దోషులుగా బయటపడ్డారు. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే ఏ5 నిందితుడిగా ఉన్న అటవీశాఖ అధికారి లింగారెడ్డి మరణించారు. ఇక, మరో నిందితురాలిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని (ఏ6) తెలంగాణ హైకోర్టు 2022లోనే ఈ కేసు నుంచి పూర్తిగా డిశ్చార్జ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# ఉగ్రదాడి గురించి మోదీకి 3 రోజుల ముందే తెలుసు..

**పెన్ పవర్ డెస్క్:**భారత ప్రధాని మోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి గురించి మోదీకి మూడు రోజుల ముందే సమాచారం అందిందని ఆయన తెలిపారు. ఈ నిఘా నివేదిక కారణంగానే ప్రధాని తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. జార?ండ్‌లోని రాంచీలో జరిగిన 'సంవిధాన్ బచావో ర్యాలీ'లో ఖర్గే ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నిఘా వైఫల్యం జరిగిందని ప్రభుత్వం అంగీకరించింది, దాన్ని పరిష్కరిస్తామని కూడా చెప్పింది. ఒకవేళ వారికి ముందే ఈ విషయం తెలిస్తే, ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదు? పహల్గామ్ దాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోదీకి ఇంటెలిజెన్స్ నివేదిక అందిందని, అందుకే ఆయన తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని నేను వార్తాపత్రికల్లో చదివాను. ఇంటెలిజెన్స్ నివేదిక అందినప్పుడు భద్రతాబలగాలను ఎందుకు అలర్ట్ చేయలేదు?" అని ఖర్గే ప్రశ్నించారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో ఖర్గే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మల్లికార్జున ఖర్గే చేసిన ఆరోపణలపై బీజేపీ నేత సీఆర్ కేశవన్ తీవ్రంగా స్పందిం చారు. ఖర్గే వ్యాఖ్యలను ఆధునిక మీర్ జాఫర్ చేసిన ద్రోహపూరిత ప్రకటనలుగా ఆయన అభివర్ణించారు. ప్రధానమంత్రిపై ఆయన చేసినవి విషపూరితమైన, నిరాధారమైన ఆరోపణలని, ఇవి తీవ్రంగా ఖండించదగినవని, క్షమించరానివని కేశవన్ అన్నారు. ఖర్గే తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు

- మొదటి పేజీ తరువాయి

తమ స్వప్రయోజనాలకు వాడుకుంటూ భక్తుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం కనుగొనేందుకు చర్యలు తీసుకుంటామని ఈవో స్పష్టం చేశారు. ప్రస్తుతం టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను పునఃసమీక్షించి, భక్తులకు మరింత పటిష్టమైన, మెరుగైన వసతులు కల్పించనున్నట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గానికి నడిచే ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచే విషయాన్ని, అలాగే టోకెన్ల జారీ కౌంటర్లను అధికం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. భక్తుల నుంచి సూచనలు, అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) స్వీకరించి, వాటి ఆధారంగా పటిష్టమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని శ్యామలరావు హామీ ఇచ్చారు. తద్వారా శ్రీవారి దర్శనానికి కాలినడకన వచ్చే ప్రతి భక్తుడికి సులభతరమైన, సౌకర్యవంతమైన అనుభూతిని అందించడమే లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ ఇంజనీర్లు వేంకటేశ్వర్లు, మనోహరం, డిప్యూటీ ఈవో లోకనాథం తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భారీ యూనిట్.. మే 8న మంత్రి లోకేశ్ భూమిపూజ

- మొదటి పేజీ తరువాయి

కృష్ణా జిల్లా మల్లవల్లిలో హిందూజా గ్రూప్ అశోక్ లేలాండ్ వాహన తయారీ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించగా, ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు కూడా భూమిపూజ జరిగింది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్థిక అభివృద్ధి మండలి (ఈడీబీ)ని బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. అమెరికా, దావోస్ వంటి

అంతర్జాతీయ వేదికలపై పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, వారిని ఆహ్వానించడంలో మంత్రి లోకేశ్ క్రియాశీలక పాత్ర పోషించారు.

# గంటా శ్రీనివాస్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తప్పిన ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్క్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కృష్ణాపురంలో రూ. 12.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎంఎస్ఎంఈ పార్క్ పనులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈరోజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత, నాయకులతో ఫోటోలు దిగేందుకు కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా వేదికపైకి దూసుకువచ్చారు. ఈ క్రమంలో అధిక సంఖ్యలో జనం రావడంతో భారం తట్టుకోలేక సభా వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే, అదృష్టవశాత్తూ మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడటంతో అధికారులు, పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.మరోవైపు, ఈ ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుపై గంటా శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా స్పందించారు. "పద్మనాభం మండలం కృష్ణాపురంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఈరోజు ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించాం. ఇది ఉత్తరాంధ్రలోనే మొదటి ఎంఎస్ఎంఈ పార్క్" అని ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో 21.72 ఎకరాల్లో 163 ప్లాట్లను విభజించామని, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.40 కోట్లు ఖర్చు చేస్తున్నామని గంటా వివరించారు. ఈ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వేలాది మంది గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం ముగిసిన అనంతరం, పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను కూడా పరిశీలించినట్లు గంటా శ్రీనివాసరావు తన ఎక్స్ పోస్టులో తెలిపారు.

# మాక్ డ్రిల్... మూడు కేటగిరీలుగా విభజన... రెండో కేటగిరీలో హైదరాబాద్, వైజాగ్

- మొదటి పేజీ తరువాయి

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో, మాక్ డ్రిల్ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఈరోజు కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ డిఫెన్స్, ఎన్డీఆర్ఎఫ్ డైరెక్టర్ జనరల్స్ (డీజీలు), జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) అధికారులు హాజరయ్యారు. అనంతరం, గోవింద్ మోహన్ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రేపు జరగబోయే మాక్ డ్రిల్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై వారికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 244 జిల్లాల్లో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ముఖ్యంగా డిఫెన్స్, అణు విద్యుత్ కేంద్రాలు ఉన్న ప్రాంతాలను ప్రాతిపదికగా చేసుకుని ఈ జిల్లాలను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. అణు విద్యుత్ కేంద్రాలున్న ఢిల్లీ, ముంబై, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్ భటా, చెన్నై, కల్పక్కం, నరోరా వంటి ప్రాంతాలు కేటగిరీ-1 కిందకు వస్తాయి. ఇక కేటగిరీ-2 జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో కేటగిరీలో 45 జిల్లాలున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లోని విమానాశ్రయాలు, ఇతర జనసమర్థ ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఈ కసరత్తులో భాగంగా ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించడంపై హోంశాఖ సమీక్షలో ప్రధానంగా

చర్చించారు. వైమానిక దాడి హెచ్చరిక సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి, విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు (బ్లాక్ అవుట్) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స కోసం ఇళ్లలో ఉంచుకోవాల్సిన అత్యవసర వస్తువులు, మందుల గురించి ప్రజలకు వివరించాలని సమావేశంలో సూచించారు.ఇదిలా ఉండగా, భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులు, పాకిస్తాన్ వైఖరి, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

- మొదటి పేజీ తరువాయి

మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయని, ప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మాణానికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేయడం, కేంద్ర ప్రభుత్వం అమరావతి పునఃనిర్మాణానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్ర అభివృద్ధికి శుభపరిణామమని శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసికట్టుగా ఈ పనులు పూర్తి చేయాలని ప్రధాని సూచించారని గుర్తుచేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి కూడా అమరావతి నిర్మాణంలో కీలకమని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వంపై శ్రీదేవి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అమరావతిని ధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 'మాట తప్పను, మడమ తిప్పను' అని చెప్పి అమరావతి విషయంలో మాట మార్చారు" అని ఆరోపించారు. మద్యం కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, రుషికొండపై అనవసర వ్యయం చేశారని ధ్వజమెత్తారు. దళిత రాజధానిగా రూపుదిద్దుకోవాల్సిన అమరావతిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు."అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయి. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయడంతో పాటు, నూతన ఐకానిక్ భవనాలను నిర్మిస్తాం" అని శ్రీదేవి వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు, హ్యాపీనెస్ట్ వంటి ప్రాజెక్టులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. అమరావతిలో అందుబాటులో ఉన్న రెండు లక్షల కోట్ల విలువైన మిగులు భూమి ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక

## రోడ్డు యాక్సిడెంట్ బాధితులకు ఫ్రీ ట్రీట్మెంట్..

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తూనే ఉన్నప్పటికీ దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సర్వ సాధారణంగా మారిపోయాయి. అయితే అలాంటి సమయంలో వాహనదారుల విలువైన ప్రాణాలను కాపాడటానికి కేంద్రం అనేక కొత్త నిబంధనలను ప్రవేశపెడుతూనే ఉంది. తాజాగా ప్రమాద బాధితులకు ఎలాంటి డబ్బు చెల్లించకుండానే సకాలంలో వైద్యం అందేలా చూసేందుకు సరికొత్త ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. కేంద్ర రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం ఇకపై రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు రూ.లక్షన్నర వరకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పొందేందుకు వీలుకల్పించింది. అయితే ఇది ఎంపిక చేయబడిన ఆసుపత్రుల్లో యాక్సిడెంట్ తర్వాత 7 రోజుల లోపు వైద్య సేవలను పొందటానికి వెసులుబాటు కల్పించనుంది. రోడ్డు ప్రమాద బాధితుల క్యాష్ లెస్ ట్రీట్మెంట్ స్కీమ్ మే 5, 2025 నుంచి అమలులోకి వస్తుందని గెజిట్ నోటిఫికేషన్ స్పష్టం చేసింది. మోటారు వాహనాన్ని నడుపుతున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైతే స్కీమ్ కింద నిబంధనల ప్రకారం వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయని కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ జనవరిలో వెల్లడించారు. దీనిని జాతీయ ఆరోగ్య సంస్థ పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్రాల హెల్త్ ఏజెన్సీల సహకారంతో పర్యవేక్షించనుంది. ఏ రోడ్డుపై ప్రమాదం జరిగినా ఈ స్కీమ్ వర్తించనుంది. అలాగే స్కీమ్ కింద లేని ఆసుపత్రులకు బాధితులను తరలించినప్పుడు అత్యవసరంగా వారిని సాధారణ స్థితికి తీసుకురావటానికి మాత్రమే అనుమతించబడుతుంది. ఏటా దాదాపు రోడ్డు ప్రమాదాల్లో దాదాపు లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొంటూ వారి ప్రాణాలను రక్షించటానికి చేస్తున్న ప్రయత్నంగా దీనిని పేర్కొన్నారు. అలాగే హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబానికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు గడ్కరీ వెల్లడించారు.

## లండన్ లో తీవ్రంగా గాయపడ్డ సుజనా చౌదరి... హైదరాబాద్ తరలింపు

**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ సీనియర్ నాయకుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు సుజనా చౌదరి లండన్ పర్యటనలో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఆయన కుడిచేయికి తీవ్ర గాయమైనట్లు సమాచారం. లండన్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయన్ను హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సుజనా చౌదరి ఇటీవల లండన్‌లో పర్యటిస్తున్న సమయంలో బాత్రూమ్‌లో ప్రమాదవశాత్తూ జారిపడినట్లు తెలుస్తోంది. లండన్‌లో వైద్యులు ఆయనకు తక్షణ వైద్య సహాయం అందించారు. అనంతరం, మెరుగైన చికిత్స మరియు శస్త్రచికిత్స అవసరమని భావించడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను హుటాహుటిన హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఈ తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో లండన్ నుంచి శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సుజనా చౌదరిని నేరుగా బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్య వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. సుజనా చౌదరి ప్రమాదానికి గురైన విషయం తెలియడంతో ఆయన అభిమానులు, బీజేపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. అయితే, సుజనా చౌదరి ఆరోగ్య పరిస్థితి, గాయం తీవ్రత తదితర అంశాలపై కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా హెల్త్ బులెటిన్ విడుదల చేస్తే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పహల్గామ్‌పై అంతకుమించి ఏమీ ఉండదు..!

**పెన్ పవర్ డెస్క్:**భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మంగళవారం నిర్వహించిన క్లోజ్డ్ డోర్ సమావేశం ఎలాంటి నిర్దిష్ట ఫలితాన్ని ఇవ్వబోదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ సమీకరణాల దృష్ట్యా, ఏ పక్షానికీ అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ బలమైన తీర్మానాలు వెలువడే అవకాశం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. భద్రతా మండలి సభ్యదేశాల మధ్య సంప్రదింపుల అనంతరం వెలువడే ప్రకటన చాలా సాధారణంగా ఉంటుందని శశి థరూర్ పేర్కొన్నారు. "ఒకవేళ పాకిస్థాన్‌ను విమర్శిస్తూ ఏదైనా తీర్మానాన్ని ప్రవేశపెడితే, చైనా తన వీటో అధికారంతో దానిని నిరోధిస్తుంది. అదే సమయంలో, భారత్‌ను తప్పుబడుతూ తీర్మానం వస్తే, అనేక ఇతర దేశాలు దానిని అడ్డుకుంటాయి" అని అన్నారు.

అందువల్ల, "కేవలం శాంతియుత వాతావరణానికి పిలుపునివ్వడం, ఉగ్రవాదంపై ఆందోళన వ్యక్తం చేయడం వంటి పడికట్టు పదాలతో కూడిన సాధారణ ప్రకటన వెలువడుతుందే తప్ప, అంతకు మించి ప్రత్యేకమైన పరిణామాలు ఏవీ ఉండకపోవచ్చు" అని థరూర్ అంచనా వేశారు. ఈ పరిస్థితి విచారకరమైన వాస్తవమని ఆయన వ్యాఖ్యానించారు.ఏప్రిల్ 22న కశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి అనంతరం, భారతదేశం పాకిస్థాన్‌పై కఠిన వైఖరి అవలంబించడం ప్రారంభించింది. ఇందులో భాగంగా సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం వంటి చర్యలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల క్రమంలోనే ఐరాస భద్రతా మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో భారత్‌కు వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని ఆమోదింపజేసుకోవాలని పాకిస్థాన్ తొలుత భావించినప్పటికీ, ఆ దేశ ప్రయత్నాలు సఫలం కాలేదు. పైగా, ఇస్లామాబాద్ ఇటీవల చేసిన బహిరంగ అణు బెదిరింపులు, వరుస క్షిపణి పరీక్షల నిర్వహణపై పలు సభ్య దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ అంశాలపై పాకిస్థాన్‌ను నిలదీసినట్టు తెలుస్తోంది.

# పట్టాలమ్మ అమ్మవారికి బోనాల సమర్పించిన ఎమ్మెల్యే శిరీషదేవి

**అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర**



**రాజవొమ్మంగి పెన్ పవర్ మే 6:** మండలం లోని వట్టిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ పట్టాలమ్మ అమ్మవారికి నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి బోనాలను సమర్పించారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే శిరీషదేవి అమ్మవారి ప్రతి రూపాలైన బోనాలను గ్రామపుర వీదుల్లో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి అమ్మవారి గుడిలో సమర్పించి ఎమ్మెల్యే దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అలానేగ్రామస్తులుమొక్కులు తీర్చుకున్నారు. వట్టిగడ్డ గ్రామ ఇలవేలుపు పట్టాలమ్మ అమ్మవారి జాతర మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దంపతులను తంటికొండ గ్రామ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి పూలమాలలు వేసి దుస్సాలువాతోఘనంగా సత్కరించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మటం విజయ భాస్కర్, లోతా లక్ష్మణరావు,టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, గణజల తాతారావు, రెడ్డి రమణ, జట్టి మధు, మాకి రెడ్డి లోవ, పల్లి నానాజీ, కృష్ణ తదితరులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ నరసింహ మూర్తి నేతృత్వంలో పోలీసులు విధులు నిర్వహించారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# లబ్బర్తిలో కిషోరీ వికాస కార్యక్రమం





**రాజవొమ్మంగి పెన్ పవర్ మే 6,** మండలం లోని లబ్బర్తి గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోరి వికాస కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మిరియాల సత్యవతి అధ్యక్షతనసిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నందుచైల్డ్ మ్యారేజ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. బాలికలకు 18 సం లోపు వివాహాలు చేయరాదని అలా జరిగితే చట్ట ప్రకారం నేరమని టీనేజ్ ప్రెగ్నెన్సీ వాటివల్ల వచ్చే అనర్థాలు సిడిపిఓ దేవమణివివరించడం జరిగింది.అలాగే డ్రాప్ఔట్ పిల్లలు గ్రామాలలో కాకుండా బడిలో ఉండాలని అలానే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,హెల్ప్ లైన్ నంబర్స్ కోసం వివరించారు. కిషోర్ బాలికలు క్రీడలపై ఆసక్తిని పెంచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య బి. వరలక్ష్మి ఏఎన్ఎం మంగమ్మ, ఏ డబ్ల్యూ సి లోవ కుమారి , ఆశ వర్కర్లు, కిషోర్ బాలికలు ఉన్నారు.



# ఓటర్లు రాని వై. రామవరం పిసా ఎన్నిక

**వై రామవరం, పెన్ పవర్, మే 6 :** మండల కేంద్రమైన వైరామవరం పిసా ఎన్నిక, ఓటర్లు రాని కారణంగా వాయిదా పడిందని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం వరకు వై.రామవరం పిసా ఎన్నిక ఓటర్లు రాని కారణంగా పదోవ సారి వాయిదా పడినట్లు తెలిసింది. వై రామవరం పిసా ఎన్నిక కోసం గత మూడు రోజుల నుండి మైకు ద్వారా ప్రసారం చేసినా అసలు ఓటర్లు రాని కారణంగా వాయిదా పడిందని అధికారులు తెలిపారు. వై రామవరం లో 600 పైనే ఓటర్లు ఉన్నారని, అందులో గిరిజనులు 500 సుమారు ఉన్నారని, కోరం లేని కారణంగా 10వసారి కూడా పిసా ఎన్నిక వాయిదా పడిందని తెలిపారు. పీసా ఉపాధ్యక్షుడు,కార్యదర్శి ఎన్నికకు అధికారులు ఆదేశాలిచ్చిన, ఎన్నిక జరగకపోవడం విశేషం అని తెలిపారు. గతంలో 100 మంది పైనే ఓటర్ లు వచ్చేవారని, ప్రస్తుతం మంగళవారం జరగవలసిన పీసా ఎన్నికకు అసలు ఓటర్లు రాకపోవడం విశేషం అన్నారు. చేతులు ఎత్తే పద్ధతిన ఎన్నిక జరగాలంటే తాము ససేమిరా అని ఓటర్లు భీష్మించి కూర్చుంటున్నారని పలువురు తెలిపారు. అధికారులే ఒక మెట్టు దిగి సీక్రెట్ ఓటింగ్ పెడితే పిసా ఎన్నిక జరుగుతుందని ఓటర్లు తమ మనోభీష్టన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా కోరం లేని కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో పై అధికారుల ఆదేశాల మేరకు ఎన్నిక ఎప్పుడు జరిగేది తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ( పి ఆర్ అండ్ ఆర్డి) శివకుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ఉండాలి



**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 6:**రబీ సీజన్లో గతంలో కంటే అధికంగా ధ్యానం కొనుగోలు చేశామని, అయితే రికార్డుల నిర్వహణ విషయంలో అధికారులు, సిబ్బంది పనితీరు లోపభూయిష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రబీ సీజన్లో ధాన్యం సేకరణపై సమన్వయ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రబీ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక ఆచరణలో పెట్టడంలో అధికారుల పాత్ర, వారి పర్యవేక్షణపై కలెక్టర్ ప్రశ్నించారు. మండలాలు, రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏ ఏ రకాల ధాన్యం సాగు చేశారు? వాటిలో ఏ రకం పీడీఎస్ కోసం సేకరించాలి అన్న విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కోతలు పూర్తి చేసిన తర్వాత ఎన్ని రోజులకు మిల్లింగ్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది అని ప్రశ్నించారు. సూపర్, కామన్, ప్రీమియం, వెరైటీ రకాలలో వేటికి ఓపెన్ మార్కెట్ లో డిమాండ్ ఉందో గమనించాలన్నారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ విషయంలో ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారో లేదో క్షుణ్ణంగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. షెడ్యూలింగ్ అనుసరించి కోతలు, ఆర్ఎస్కె కు తరలింపు, అక్కడ నుంచి మిల్లుకు వరకు పట్టే సమయ పాలన ఖచ్చితంగా పాటించడంపై పర్యవేక్షణ, రికార్డులు నిర్వహణలో శ్రద్ధ ఉండాలని, అప్పుడే ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమ నిర్వహణ సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతికూల వార్తలు వచ్చాయి కనుక క్షేత్ర స్థాయి తనిఖీలు చేస్తామనే విధానం సరికాదని, తనిఖీలు నిరంతరం సాగాలని, తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ధాన్యం సేకరణ సీజన్లో ప్రతి రోజూ క్షేత్ర స్థాయిలో ఆర్ ఎస్ కె తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, నియోజక వర్గ ప్రత్యేక అధికారులను ఒకొక్క నియోజకవర్గంకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. ధాన్యం సేకరణ క్రమబద్ధీకరణ కోసం నిర్దిష్ట కార్యాచరణ ఉండాలన్నారు. జిల్లా సహకార అధికారుల ద్వారా రికార్డుల నిర్వహణ, షెడ్యూల్, కేటాయింపు, కార్యాచరణ, అందుకు సంబంధించి ఏర్పాట్లు, ఈ క్రాప్ బుకింగ్, రవాణా, గన్ని బ్యాగులు, మిల్లర్, తదితర అంశాలపై తగిన దృష్టి సారించాలని కోరారు. ఆమేరకు నివేదిక అందచేయాలని ఆదేశించారు. రైతులకు మేలు చేసే క్రమంలో అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, జిల్లా పౌర సరఫరాల ఇంచార్జ్అధికారి ఎమ్.ప్రేమ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎమ్.జనార్ధన రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్, డిపిఆర్వో వై.బాలకృష్ణ, జిల్లా మేనేజర్, లీగల్ మెట్రాలజి, టిసిఎస్, డిఎస్వో శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరిచే దిశగా 'చేరువ'

**● ఎస్పీ బిందు మాధవ్**



**కాకినాడ.పెన్ పవర్ మే 6 :**ప్రజలతో పోలీసులకు సంబంధాలు బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పోలీసుల సేవలు పనితీరు పై తెలుసుకోవడం కోసం ఈ "చేరువ" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం ప్రజల భద్రతతో పాటు పోలీసుల సేవా దృక్పథాన్ని మెరుగుపర్చడం, పోలీస్-ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడమే లక్ష్యంగా సాగింది. "చేరువ" కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం సమావేశం మందిరంలో ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్, కాకినాడ మరియు వివిధ వ్యాపార, వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులతో జరిగింది.ఈ సమావేశంలో వారికి ఉన్న ఇబ్బందులను, సూచనలను తెలియజేశారు.ట్రాఫిక్ సమస్యలు, ఫేక్ కాల్స్, యూట్యూబ్ బెదిరింపులు, ద్విచక్ర వాహనాలు, సెల్ఫోన్ దొంగతనాలు, నకిలీ వ్యాపారాలపై వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివిధ అసోసియేషన్ల సభ్యులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.షాపులు, హోటల్స్ మరియు మాల్స్ పని సమయాలు, సండే మార్కెట్ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ తెలిపిన సమస్యలకు పరిష్కార మార్గాలు తెలుపుతూ మాట్లాడారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో భాగంగా, ఎగుమతి, దిగుమతి సమయాలను ప్రజలకి అసౌకర్యం కలగకుండా చూసేలా సూచనలు చేశారు.కాకినాడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 24 కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధమైందని ఎస్పీ పేర్కొన్నారు.షాపుల వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, కొన్ని కెమెరాలు రోడ్ ను కవర్ చేసేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగతనాలకు చాట్ బాట్ నం. 94906 17852 వాట్సప్ ద్వారా కంప్లైంట్ చేయాలని తెలిపారు.టూరిస్టులకు సౌలభ్యం కలిగేలా హోటల్స్, మాల్స్ తెరిచి ఉంచే సమయాన్ని రాత్రి 11 గంటల వరకు పొడిగించాలన్న విజ్ఞప్తిని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ సూచనలు: డిజిటల్ అరెస్టు అనే పదానికి మోసపోవద్దు, సోషల్ మీడియా ఆధారంగా లక్ష్యంగా చేసే మోసాలు, ఫేక్ వీడియో కాల్స్, డ్రగ్స్ పార్సెల్ / కస్టమ్స్ మోసాలు వాటితో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడం వాయిదా వేస్తే డబ్బులు తిరిగి రావడం కష్టమని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 (నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) కు కాల్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పరిపాలన భాస్కరరావు అదనపు ఎస్పీ ఆర్ ఎస్ శ్రీనివాసరావు, ఛాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పెద్ది రత్నజీ,గ్రంధి బాబ్జి వివిధ వ్యాపార వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు



**ఆలమూరు, పెన్ పవర్,మే06:**ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం స్థానిక ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన శ్రీ భాను తేజస్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ దయాబెటిక్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల వంటి పలు హాస్పటల్లకు చెందిన వైద్యులు పాల్గొని పలు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో షుగర్,బిపి, ఉదరము,ఎముకలు, కంటికి సంబంధించిన వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. పలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లోని సుమారు 152 మంది ఉద్యోగులు పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీపక్, పవన్,మోహన్, విజయ పాల్గొన్నారు.ఏ

# నల్లబ్యాడ్జీలతో ఆరోగ్య సేవల సిబ్బంది నిరసన

**విలేజ్ క్లినిక్ సీహెచ్ఓలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్.**



**ఆలమూరు, పెన్ పవర్,మే06:**మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆరోగ్య సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ క్లినిక్)లో మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ఓలు ఇటీవల నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు హేళనగా మాట్లాడారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయా పీహెచ్సీల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయా పీహెచ్సీల వద్ద చేపట్టిన ఆందోళనలో సీహెచ్ఓలు అందరూ ఆరోగ్య సిబ్బందిపై చేసిన వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా అనేక కష్టనష్టాలను అనుభవిస్తూ సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందిపై సీహెచ్ఓలు చేసిన వ్యాఖ్యలు వైద్యారోగ్యశాఖను అవమానించడమేనని అన్నారు. ఉద్యోగులందరూ తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం పోరాటం చేయడం సమంజసమేనన్నారు. అయితే సహచర సీనియర్ ఉద్యోగులను అవహేళన చేసి అవమానించే విధంగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె జ్యోతికుమార్, సూపర్వైజర్లు పి శివప్రసాద్, ఎం శ్రీనివాసరావు, పి ఉమ, ఆర్ బాలామణి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిపోతున్న కల్ప వృక్షాలు


**స్పందించని సంబంధిత అధికారులు**



**వై రామవరం, పెన్ పవర్,మే 6 :** నిబంధనలకు విరుద్ధంగా నిత్యం మండలంలో నుండి కల్పవృక్షాలు తరలిపోతున్న సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు.

గిరిజన రైతుల పొలాల నుండి తాడి చెట్లను నిబంధనలకు విరుద్ధంగా నరికి తరలించుకుపోతూ ఉన్నా సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. కల్పవృక్షాన్ని నరకడానికి ఏ విధమైన అనుమతులు లేవని తెలిపారు. తాడిచెట్టులో ప్రతి ఒక్క భాగం నిత్యవసరంలో ఉపయోగపడేదేనని అన్నారు. ఏ విధమైన పర్మిషన్లు,పర్మినెంట్లు లేకుండా రాజమార్గంలో కల్ప వృక్షాలు తరలిపోతున్నాయి అని తెలిపారు. స్థానికంగా సంబంధిత పంచాయతీ వీఆర్వో పర్మిషన్ ఉండాలని, రవాణాకు అటవీ శాఖ అనుమతి ఉండాలని కానీ మామూళ్ల మత్తులో పట్టపగలు ఏదేచ్ఛగా ట్రాక్టర్లలో తరలిపోతున్నాయని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కల్పవృక్షాల అక్రమ రవాణాను నిరోధించవలసిన ఆవశ్యకత ఎంత ఉందని స్థానికులు కోరుతున్నారు.

# మరిడమ్మ దేవస్థానంలో మఖ నక్షత్ర పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, మే 6 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో మఖ నక్షత్రం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున అమ్మవారి గర్భాలయంలో ఉన్న మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి సుగంధభరితమైన వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర సుగర్స్ ను సందర్శించిన ఆర్డీవో





**గోపాలపురం, పెన్ పవర్, మే 6.**కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారిని సుస్మితా రాణి మంగళవారం సగ్గొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆంధ్ర షుగర్ కర్మాగారాన్ని సందర్శించారు. అనంతరం గుడ్డి గూడెం, నందిగూడెం గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలపురం తహసిల్దార్ కే అజయ్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర సుగర్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న కొంత ప్రభుత్వ భూమిని కర్మాగారానికి అనుసంధానం చేయాలని వారు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆ భూమిని ఆర్డిఓ పరిశీలించారన్నారు. అలాగే సల్ఫర్ ను కర్మాగారంలో నిలువ చేసుకోవడానికి, రవాణా చేయడానికి అనుమతులకు దరఖాస్తు చేశారన్నారు. వాటిని సైతం పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

# జాతీయ రహదారిపై యమపాశం: పశువుల యజమానుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు, బాధితుల్లో ఆందోళన







**రాజవొమ్మంగి పెన్ పవర్ మే 06:**అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండలంలో పశువుల రైతులు బాధ్యతారాహిత్యమైన చర్యల కారణంగా జాతీయ రహదారి ప్రమాదాల నిలయంగా మారుతోంది. సోమవారం రాజవొమ్మంగి మసీదు ఆవరణంలో జరిగిన పశువుని బైక్ తో ఆవును ఢీ కొట్టిన ఘోర ప్రమాదంలో దుర్గాప్రసాద్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, దుర్గాప్రసాద్ తన బైక్‌పై వేగంగా వెళ్తుండగా, అకస్మాత్తుగా ఒక ఆవు రహదారిపైకి రావడంతో దానిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆవు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన దుర్గాప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ

అధికారులు మరియు పోలీస్ శాఖ పలుమార్లు గ్రామాల్లో మైకుల ద్వారా పశువులను రహదారులపై వదలొద్దని హెచ్చరించినప్పటికీ, పశువుల రైతులు మాత్రం బేఖాతరు చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి విశాలంగా ఉండటంతో వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయి. ఈ క్రమంలో రోడ్లపై పశువులు సంచరిస్తుండటంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి.

అధికారులు జరిమానాలు విధిస్తామని, పశువులను గోశాలకు తరలిస్తామని హెచ్చరించినా, పశువుల రైతులులోని మార్పు రావడం లేదు. ఒకవైపు మూగజీవాలు ప్రాణాలు కోల్పోతుంటే, మరోవైపు వాహనదారులు గాయపడుతున్నారు. పశువుల రైతులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది.

గతంలో గ్రామాల్లో పశువుల రక్షణ కోసం ప్రత్యేక నిలయాలు ఉండేవని, వాటిని తొలగించడం వల్లే రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొందరు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పశువుల యజమానులపై జరిమానాలు విధించడంతో పాటు, మూగజీవుల రక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు. సాయంత్రం వేళల్లో పశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కనుమరుగవుతున్న చేతిపంపులు

**సీతానగరం, పెన్ పవర్, మే:6:**పల్లె ప్రజలు దహార్తి తీర్చే చేతి పంపులు చాలా ప్రాంతాలలో కనుమరుగవుతున్నాయి, నిర్వహణకు నిధులు లేక మరమ్మతులు చేసినందుకు మెకానిక్కు అందుబాటులో లేకపోవడంతో బోర్లు తుప్పు పట్టి పనికి రాకుండా పోతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు విద్యుత్ మోటార్ల నీటిని వాడుకుంటున్నారు, ఒకవేళ విద్యుత్తు మోటర్లు మరమ్మతులకు గురైతే తాగునీటిలో కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. అవసరాలు తీర్చే బోర్లపై అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు, నిధులు కేటాయించకపోవడం పట్టించుకోకపోవడంతో సీతానగరం మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో చేతి పంపులు తుప్పు పట్టి కనుమరుగవుతున్నాయి, మరమతులకు గురైన బోర్లను బాగు చేసినందుకు కనీసం మెకానిక్కు సైతం అందుబాటులో ఉండటం లేదు గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల కాలనీలో కొన్ని బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి, ఈ నీరు తాగేందుకు కూడా ఉపయోగంగా ఉండటం లేదని ఆయా ప్రాంత ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి వేసవికాలం సమీపిస్తున్నందున చేతిపంపులకు మరమ్మత్తులు చేసి త్రాగు నీటి ఎద్దటి లేకుండా అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## ఉపాధి కార్మికుల శ్రమను దోచుకుంటున్న కూటమి



**కూనవరం,పెన్ పవర్,మే 6.** ఉపాధి హామీ కార్మికులను మండలంలోని రేపాక గ్రామంలో సిపిఎం నాయకులు కలిసి వారు చేస్తున్న పనిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు మాట్లాడుతూ ఒక మనిషి వచ్చి రోజుకు 3 మీటర్లు పొడవు ఇచ్చి తవ్వమంటున్నరని అన్నారు.ఒక మనిషి కి రోజుకి 300 రూ పడుతుందని అన్నారు.గతంలో తక్కువ కొలతలు ఇచ్చేవారని,260నుండి 280రూపాయల వేతనం వచ్చేదని,ఇప్పుడు మాత్రం కష్టం పెరిగిందని తెలిపారు.జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లడుతూ గతంలో ఉన్నటువంటి సౌకర్యాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిచటంలేదని పేర్కొన్నారు.గతంలో గడ్డపార, టెంటు,మంచినీరు,పెరుగు,మెడికల్ కిట్స్,వేసవి అలవెన్స్ కూడ కల్పించే వారని అన్నారు.గత కేంద్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకానికి 100శాతం నిధులు కేటాయించేవి.కాని ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం నిధులనీ కొద్ది కొద్దిగా తగ్గిస్తూ వస్తున్నారని ఆరోపించారు.కనీసం ఒక మనిషికి రోజుకి 500-600 వేతనం కల్పించేలా ఆలోచించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో ఎంపీ గా గెలిచిన డాక్టర్ మీడియం బాబురావు లాంటి వాళ్ళు పార్లమెంట్లో పోరాడి ఉపాధి హామీ పథకం చట్టం తీసుకొచ్చారని గుర్తు చేసారు.అదే పథకం ఇపుడు నిరుపేద కుటుంబాలకు జీవనాధారమైందని అన్నారు. ఉపాధి హామీ పథకం చట్టాన్ని ఎత్తివేసే ప్రయత్నం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకొర నిధులు మంజూరు చేయడం అందులో భాగమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,మండల కార్యదర్శి బాబు బోర్రయ్య, మాజీ సర్పంచ్ మడకం బోజ్జి,సత్యనారాయణ పాల్గొన్నారు.ం

## డా.ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్న డా.జొన్నకూటి



**తాళ్లపూడి, పెన్ పవర్, మే 6:**మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, ప్రచురణ కర్త, జర్నలిస్ట్, ఉపాధ్యాయులు డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్ డా.ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్నారు. విజయవాడలోని హెూటల్ ఐలాపురం వేదికగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం వేడుకల్లో మాజీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు డా.అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ అధ్యక్షులుగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో ఇరు తెలుగు రాష్ట్రాల నుండి సామాజిక సేవా రంగంలో ప్రసిద్ధి చెందిన దాదాపు 30 మందికి డా.ఎన్టీఆర్ కీర్తి పురస్కారం పేరున మెమెంటో, శాలువా, సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంఆర్ఐ విభాగం కన్వీనర్ రాజశేఖర్, రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, శ్రీ శ్రీ కళా వేదిక కన్వీనర్ కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళపూడి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 6:**తాళ్ళపూడి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ ఎంఈఓ చెరుకు ఆంజనేయులు, జి.రాజ్ కుమార్ పాల్గొని విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. ఒక విద్యార్థినితో తనకు నచ్చిన ఒక కథను చెప్పించారు. అదేవిధంగా ఈ వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకి ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. అనంతరం గ్రంథాల అధికారి ఏ.నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పోటీలు జరుగుతాయని తెలియజేశారు. విద్యార్థులందరూ గ్రంథాలయానికి రావాలని తెలియజేశారు. అదేవిధంగా బుధవారం జరిగే కార్యక్రమాలను చెప్పారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**కోరుకొండ, పెన్ పవర్,మే 06 :** కోరుకొండ రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి అని కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు బి. కె. మల్లికార్జున్ రావు తెలియజేశారు. మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం వలన భూమిలోని పోషక విలువలను గుర్తించి వాటికి అనుగుణంగా ఎరువుల వినియోగాన్ని క్రమబద్ధీకరించుకోవచ్చని ఆయన తెలిపారు .మండలంలోని రైతులు అందరూ ప్రభుత్వం చేపట్టిన ఉచిత భూసార పరీక్ష పథకాన్ని వినియోగించుకుని భూసార పరీక్షలు చేయించుకోవలసిందిగా ఆయన రైతులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ డేవిడ్, ఎంపీఈవో మంగలక్ష్మి, రైతులు హాజరయ్యారు.

## యర్రవరంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ప్రారంభం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 6:**యర్రవరం గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం లో మే 8వ తేదీన ప్రతిష్టించనున్న శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం సంధర్భంగా నూతన ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛరణతో గణపతి పూజతో ప్రారంభించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు దంపతులు గణపతి పూజ,రక్షాబంధన్,ప్రతిష్ట సంకల్పం,యాగశాల ప్రవేశం,హెూమం, వాస్తు పూజ,నవగ్రహ ఆరాధనతోపాటు, మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో జరగనున్న వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని వేద పండితులు భక్తులకు వివరించారు. ఆగమ శాస్త్ర ప్రకారం, అర్చక స్వాముల వేద మంత్రోత్సవాల మధ్య అత్యంత వైభవంగా ఉత్తరా నక్షత్ర యుక్త వృషభ లగ్నం లో 8వ తేదీ గురువారం ఉదయం 6 గంటల 54 నిమిషాలకు శ్రీ సీతారామ లక్ష్మణ,ఆంజనేయ విగ్రహాలు ప్రతిష్ఠింపబడతాయని తెలిపారు. భక్తులు, ప్రజలందరూ స్వామి వారి మహెూన్నత కార్యక్రమంలో పాలుపంచుకుని స్వామివారి దర్శించుకోవాలని అర్చక స్వాములు, వేద పండితుల కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కిశోర బాలికల శిక్షణ కార్యక్రమాలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 6 :** మే రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ బాలికల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జీలుగుమిల్లి అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వి లక్ష్మీ దేవమ్మ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి 2 అంగన్వాడి సెంటర్ లో కిషోర్ బాలికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక విద్య, బాల్యవివాహాల వలన అనర్థాలు, పోస్కో చట్టం, రక్తహీనత, లింగ వివక్ష, కిషోర్ బాలికల ఉన్నత విద్యపై అవగాహనలు కలిగి ఉండాలని ఆమె తెలిపారు .ఈ దశలో వ్యాయామ క్రీడలు, సైబర్ నేరాలపై గురికాకుండా ఉండేలా కొన్ని వివరాలు వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ దశలో బాలికలు విద్యపై శ్రద్ధ ఉండాలని అన్నారు. బాలికల హక్కుల వివరించడం జరిగిందన్నారు. జూన్ 4వ తేదీన కిషోర్ బాలికల తల్లిదండ్రులతో గ్రామాలలో సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎన్ నాగమణి, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు సరళ ,నాగమణి, అరుణ, పూర్ణావతి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ప్రజా పరిషత్,సమావేశపు హాల్లో సర్వసభ్య సమావేశం





**వి.ఆర్.పురం పెన్.పవర్.మే 6:** మండలంలోని రేఖపల్లి మండల ప్రజా పరిషత్, సమావేశపు హాల్లో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎం.పి.పి.కారం లక్ష్మి అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది.సమావేశంలో ఎంపీపీ కారం లక్ష్మి,జడ్పిటిసి, వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం కారణంగా మండలంలో అక్కడక్కడ త్రాగు నీరు ఎద్దడి ఉందని, ప్రజలకు ఇబ్బంది.పడకుండా చూడాలని,సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.అనంతర శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వి.ఆర్. పురం బీ.సీ కాలనీ నుండి రేఖపల్లి తహసీల్దార్,కార్యాలయం సెంటర్ వరకు వెట్ మిక్స్ చేసి వదిలేసిన తారు రహదారి ఎప్పుడు వేస్తారని సంబంధిత అధికారిని నిలదీయడం జరిగింది. రహదారి సమస్య పై స్పందించిన ఆ శాఖ నుండి హాజరైన ప్రవీణ్ మాట్లాడుతూ వారం రోజుల్లో రహదారిపై తారు వేసే పనులు మొదలు పెట్టిస్తామని సభకు తెలిపారు. గుర్రంపేట చిన్నమట్టపల్లి గ్రామాలలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదని త్వరగా కనెక్షన్ ఇచ్చి విద్యుత్తు సదుపాయం కల్పించాలని చిన్న మట్టపల్లి ఎం.పి.టి.సి పూనెం ప్రదీప్ కుమార్, ప్రశ్నించారు.స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ మూడు నాలుగు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో ఆంజనేయులు,వైస్ ఎం.పీ.పీ.లు ముత్యాల భవాని,వడ్డాణపు భాగ్యలక్ష్మి ఎం.పీ.టీ.సీ.లు వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి సర్పంచులు పూనెం సరోజిని,వెట్టి లక్ష్మి,కారం బుచ్చమ్మ,వడ్డాణపు శారద,సోడి నరసమ్మ,పిట్టా రామారావు,ముట్ల బాలరాజు,గ్రామ పంచాయతీ సెక్రెటరీలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న చేతిపంపులు

**సీతానగరం, పెన్ పవర్, మే:6:**పల్లె ప్రజలు దహార్తి తీర్చే చేతి పంపులు చాలా ప్రాంతాలలో కనుమరుగవుతున్నాయి, నిర్వహణకు నిధులు లేక మరమ్మతులు చేసినందుకు మెకానిక్కు అందుబాటులో లేకపోవడంతో బోర్లు తుప్పు పట్టి పనికి రాకుండా పోతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు విద్యుత్ మోటార్ల నీటిని వాడుకుంటున్నారు, ఒకవేళ విద్యుత్తు మోటర్లు మరమ్మతులకు గురైతే తాగునీటిలో కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. అవసరాలు తీర్చే బోర్లపై అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు, నిధులు కేటాయించకపోవడం పట్టించుకోకపోవడంతో సీతానగరం మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో చేతి పంపులు తుప్పు పట్టి కనుమరుగవుతున్నాయి, మరమతులకు గురైన బోర్లను బాగు చేసినందుకు కనీసం మెకానిక్కు సైతం అందుబాటులో ఉండటం లేదు గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల కాలనీలో కొన్ని బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి, ఈ నీరు తాగేందుకు కూడా ఉపయోగంగా ఉండటం లేదని ఆయా ప్రాంత ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి వేసవికాలం సమీపిస్తున్నందున చేతిపంపులకు మరమ్మత్తులు చేసి త్రాగు నీటి ఎద్దటి లేకుండా అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## నేడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యంత్రాలు పంపిణీ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 6:** మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు లబ్ధిదారులైన రైతాంగానికి బుధవారం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉదయం 10:30 గంటలకు లబ్ధిదారులైన రైతులకు అధునాతన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తారన్నారు. తొలుత ఉదయం 10 గంటలకు బీసీ కార్పొరేషన్, ఈ డబ్ల్యూ ఎస్ సహకారంతో స్త్రీ శక్తి భవన్లో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు.

## మహిళా కుట్టు మిషన్ల కొనుగోలులో భారీ కుంభకోణం

-వైయస్సార్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియాదాసు



**కూనవరం,పెన్ పవర్,మే 6.**బీసీ మహిళలకు కుట్టు మిషన్ల ట్రైనింగ్ పథకం పేరుతో మిషన్ల కొనుగోలులో భారీ కుంభకోణానికి కూటమి ప్రభుత్వం పాల్పడిందని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మర్యాద దాసు అన్నారు.బిసి నాయకులతో టేకులబోరు నందు నిర్వహించిన సమావేశంలో దాసు మాట్లాడుతూ బీసీ మహిళలకు ట్రైనింగ్,కుట్టు మిషన్ల పంపిణీ పథకంలో లక్ష మంది లబ్ధిదారులను గుర్తించి ఒక్కొక్కరికి 23 వేలు లబ్ధి చేకూరుతుందని చెప్పిన కూటమి ప్రభుత్వం.230 కోట్లు కేటాయించి ఒక్కొక్క లబ్ధిదారునికి ట్రైనింగ్ అనంతరం 3 వేలు,4,300 విలువ గల నాసిరకం కుట్టు మిషన్లు అందించారని అన్నారు.ఒక్కొక్క లబ్ధిదారునికి 23,000 కేటాయించి,కేవలం 7,300 మాత్రమే ఖర్చు చేశారని అన్నారు.ఒక్కొక్క లబ్ధిదారుడి నుండి 16,700 లబ్ధి పొందారని విమర్శించారు.167 కోట్లు కుట్టు మిషన్ స్కాం జరిగిందన్నారు.ఎన్నికల హామీలలో 50 సం కు పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఉన్న పెన్షన్లను కత్తిరించే పనిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.యువగలం పాదయాత్రలో బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి11 నెలలు గడిచిన హామీ నెరవేర్చ లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దీకొండ గంగాధర్,మధు,చామంతుల వెంకన్న,కల్లం వీరాంజనేయులు,మేడిది నాగేంద్ర,మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు మహమ్మద్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తిరగటి విజయరత్నంకు పలువురు అభినందనలు.






**కిర్లంపూడి, పెన్ పవర్, మే 6:** మండలంలోని తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న డాక్టర్ తిరగటి విజయరత్నంను పలువురు అభినందిస్తున్నారు. అంబేద్కరీయం పేరుతో కవులకు, గాయకులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా రాజ మహేంద్రవరం మోడల్ కాలనీ ఎల్ఐసి ఉద్యోగుల భవనంలో అంబేద్కర్ సేవా కేంద్రం చైర్మన్ గుబ్బల రాంబాబు, ఆస్క్ ఆశ్రమ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ప్రముఖ కవి గూటం స్వామి, ప్రముఖ దిక్కారఖడ్గ కవి పినిపే సత్యన్నారాయణ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 100 మంది కవులు, గాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరగటి విజయరత్నం రచించిన అంబేద్కరుని ఆశయం అనే శీర్షికతో సీస పద్యాలు వినిపించారు. తిరగటి విజయరత్నం వినిపించిన సీస పద్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు విజయరత్నంకు పూలమాల,దుశ్శాలువా వేసి గోల్డ్ మెడల్ తో ఘనంగా సన్మానించడమే కాకుండా,నగదు బహుమతిని అందజేశారు. తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తూ ఎన్నో పురస్కారాలు అందుకుంటున్న విజయరత్నంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ .కృష్ణ, స్టాఫ్ సెక్రటరీ బాలెం నూకరాజు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## సమ్మె జయప్రదం చేయండి

ఏపీ వ్యవసాయకార్మిక సంఘం

**టి నరసాపురం, పెన్ పవర్,మే 6:**ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈనెల 20వ తారీఖున పని బంద్ జయప్రదం చేయండి.

ఈనెల 20వ తారీఖున జరుగుతున్న సమ్మె సందర్భంగా ఉపాధి కార్మికులు ఉద్యోగ సంఘాలు కార్మిక చట్టాలను పరిరక్షించాలని కోరుతూ జరిగే జాతీయ సమ్మెలో యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షు గుడెల్లి వెంకట్రావు అన్నారు. అప్పలరాజు గూడెం గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి కూలీలతో మాట్లాడుతూ గత 13 వారాలుగా ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, చెల్లించామని పత్రికలకు చూపుతున్నారు తప్పా, ఉపాధి కార్మికుల చేతికి డబ్బులు వెళ్ళటం లేదని విమర్శించారు.ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని పే స్లిప్పులు ఇవ్వాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వీరలక్ష్మిని పరామర్శించి, ధైర్యం చెప్పిన తహాశీల్దార్ భారతి

**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 6:**అన్నదేవరపేట గ్రామంలో శనివారం ఉరుములతో కురిసిన వర్షానికి బొర్రా వీరలక్ష్మి పెంకుటిల్లుపై పిడుగుపడి శరీరంలో 70 శాతం కాలిపోయింది. ఆమెను మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తహశీల్దార్ భారతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి ఆమెకు సహాయం అందేలా చేస్తానని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వి.ఆర్.ఓ కావూరి నాగేశ్వరరావు రిపోర్ట్ రాసి పై అధికారులకు పంపించామని అన్నారు. రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరలక్ష్మిని సోమవారం తహసీల్దార్ భారతి పరామర్శించారు. తహశీల్దార్, ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, కొంత మంది వి.ఆర్.ఓ లు 8000 రూపాయలు వీరలక్ష్మి కుటుంబానికి అందించి, ధైర్యం చెప్పారు. డాక్టర్ తో మాట్లాడం జరిగినదని, 5 రోజుల అనంతరం పేషెంట్ పరిస్థితి మెరుగవుతుందని డాక్టర్ చెప్పారని తహశీల్దార్ తెలిపారు. ఆమె ఆరోగ్యం కొరకు మా వంతు సహకారం అందిస్తామని, మా స్నేహితులు, బంధువులు, వాట్సాప్ స్టేటస్ ద్వారా అమౌంట్ కలెక్ట్ చేసి త్వరలో అందిస్తాం అని జోడాల వెంకట్ అన్నారు. వీరితో పాటు వి.ఆర్.ఓ లు సంజీవరావు, ఇబ్రహీం, ప్రకాష్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## కార్మిక చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలి- పోచమ్మ





**టీ నర్సాపురం, పెన్ పవర్, మే 6:**కార్మిక చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలి ఆశా వర్కర్ సీనియర్ జిల్లా కార్యదర్శి పి పోచమ్మ అన్నారు. మే 20వ తారీకు జరుగుతున్న అఖిలభారత కార్మికుల సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్, యావన్మంది ఆశాలు పాల్గొని సమ్మెచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీ నర్సాపురం లో జరిగిన మేడే జెండావిష్కరణ గావించారు అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకురాలు రంజినా నీరుల్లా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మురళి సంఘం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు భారీ ఏర్పాట్లు.





**కిర్లంపూడి, పెన్ పవర్, మే 6:** కిర్లంపూడి మండలం చిల్లంగి( శ్రీనివాసా నగరం )లో వేంచేసియున్న శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి 46 వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి నుండి ఈ నెల 13 వరకు నిర్వహించే కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారు జాము నుండి సుప్రభాత సేవ, విశ్వక్సేన పూజ, పంచామృతాభిషేకం, విశేషార్చన, ఉదయం 9 గంటల 15 నిమిషాలకు శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, అమ్మవార్లను పెండ్లి కుమారుణ్ణి,పెళ్లి కుమార్తెలను చేయుట, సాయంత్రం నాలుగు గంటలకు గ్రామోత్సవం (స్వర్ణ రథం పై భారీ ఊరేగింపు ) చిల్లంగి శ్రీ కనకదుర్గ కోలాట భజన మండలి, శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి కోలాటం భజన మండలి వారిచే శాస్త్రీయ వాయిద్య కేరళ డ్రమ్స్ తో భారీ ఊరేగింపు సాయంత్రం రాత్రి 7:30 గంటలకు విశ్వక్షేన పూజ, ధ్వజారోహణ, తీర్థప్రసాదాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలియజేశారు. గురువారం ఉదయం,సాయంత్రం స్వామివారికి, అమ్మవార్లకు విశేష అర్చనలు, రాత్రి 7 గంటలకు శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సామూహిక దంపతులచే కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ నెల 13 వరకు నిర్వహించే స్వామి వారి కళ్యాణోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామి వారిని దర్శించుకోవడమే కాకుండా, స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి,స్వామి వారి కృపా కటాక్షంలు పొందాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలి



**పెద్దాపురం, పెన్ పవర్, మే 6 :** విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం సృజనాత్మక శక్తి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గాజు గ్లాసుపై కళాత్మక చిత్రాలను రూపొందించిన తాడిగడప రసజ్ఞకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, ఉపాధ్యాయుడు రాళ్లపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు**

**పెద్దాపురం, పెన్ పవర్, మే 6 :** అకాల వర్షాల కారణంగా పంట నష్టానికి గురైన రైతులకు అండగా ఉంటామని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు, కాండ్రకోట, సిరివాడ, గుడివాడ గ్రామాలను ఆయన సభ్యత్వ ఇంచార్జి డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొరతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటను మిల్లర్లు త్వరితగతిన కొనుగోలు చేసేలా అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాల నుంచి నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్ట సమయంలో బీజేపీ తోడుగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.



## పెద్దనాపల్లి గ్రామ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 6:** మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల తీరును ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి క్షుణంగా పరిశీలించారు. ఎం జి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పెద్దనాపల్లి గ్రామంలో సిసి రోడ్లు శాంక్షన్ అయ్యాయి. ఇటీవల అభివృద్ధి పనులు ప్రారంభమై పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీపీ తో పాటు మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుద్ధా ఈశ్వరరావు, టీడీపీ నాయకులు సుంకర సత్యనారాయణ, శెట్టి సూరిబాబు, అప్పికొండ తాతాజీ తదితరులు అభివృద్ధి పనులు పరిశీలించేందుకు వెళ్లారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా కృషి చేయాలి: ఎంపిడిఓ





**అల్లవరం, పెన్ పవర్, మే 06:**స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో మంగళ వారం పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు మండలంలో కనీసం రెండు పంచాయతీ లలో తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు వంటి వాటి వినియోగం లేకుండా ప్రజలు, వ్యాపారులకు ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి , ప్రజారోగ్యానికి కలుగుతున్న నష్టం పైఅవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకం లేని గ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు.గ్రామాల్లో చెత్త కుప్పలు,జంతు కళేబరాలు లేకుండా చూడాలి అని అన్నారు. ఆహ్లాదకర వాతావరణం తో విజిబిల్లీ క్లీన్ విలేజ్ కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు.అనంతరం ఇటీవల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కు పని తీరు మెరుగుదల, ఒత్తిడి నివారణ వంటి వాటిపై ఆన్లైన్ శిక్షణ పోర్టల్ కర్మయోగి లో 1781 పాయింట్స్ 415 సర్టిఫికెట్ లతో 8 లక్షల 50 వేల మందిలో ప్రథమ స్థానం సాధించిన ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ను పంచాయతీ కార్యదర్శులు అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ.బి కృష్ణ మోహన్,కార్యదర్శులు రాజ్ మోహన్, కృష్ణ,ఆది శంకరం.జ్యోతి సిబ్బంది రమణమ్మ,సుబ్బలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఒప్పంద జీవోలు తక్షణమే విడుదల చేయాలి

- డిఎంహెచ్ఓ నరసింహ నాయక్ కు వినతి పత్రం

**కాకినాడ. పెన్ పవర్ మే 6:** ఒప్పంద జీవోలు అమలు చేయాలని నియమకాలను ప్రభుత్వమే చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు మే నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ జిల్లా వ్యాప్తంగా పాల్గొంటామని తెలియజేస్తూ మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ నరసింహ నాయక్ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్సయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా

ఆశా వర్కర్లందరూ మే నెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని ఆశా వర్కర్ లందరికీ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమేఅమలు చేయాలని ఒప్పంద జీవోలు వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈ నెలలో మొదటి మంగళవారం జరిగే ఆశా డే నుండి నల్ల రిబ్బన్లతో నిరసన తెలపడం జరిగిందన్నారు. మంగళ వారం నుండి ఒప్పంద జీవోలు అమలు అయ్యేంతవరకు కూడా ఆశా వర్కర్లు నిరసన తెలియజేస్తూ వర్క్ లో ఉంటామని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని



ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఒప్పంద జీవోలు తక్షణమే అమలు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి సంక్షేమ పథకాల అమలు చేయాలని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా నిర్లక్ష్యంగా రిటైర్మెంట్ చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు వరాల జల్లు అని పేపర్లు టీవీలకు ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ప్రభుత్వం గుర్తించలేకపోవడం దారుణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఒప్పంద జీవోలు అమలు అయ్యేంతవరకు మా నిరసన కొనసాగుతూనే ఉంటాదని తెలిపారు కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెక్కల వేణి, మలక నాగలక్ష్మి, ఎస్ లక్ష్మి, సుజాత, గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికులతో ఆత్మీయ సమావేశం



**పెద్దాపురం, పెన్ పవర్, మే 6 :** ప్రతీ జనసైనికుని కుటుంబానికి క్రియాశీలక సభ్యత్వం అండగా ఉంటుందని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. స్థానిక రాజుగారి వీధిలో ఉన్న ఎస్వీ కాంప్లెక్స్ వద్ద జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుమ్మల బాబు మాట్లాడుతూ ప్రతీ కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించడం జరిగిందని, పార్టీలో కష్టపడిన ప్రతీ వ్యక్తినీ పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా అధిక సభ్యత్వాలు నమోదు చేసిన జనసేన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పొలమరశెట్టి సత్తిబాబు, శ్రీను, తమనార లక్ష్మణ దివాకర్, కొప్పిరెడ్డి నాగబాబు, కౌన్సిలర్ ఒబిలిశెట్టి గున్ని, వంగలపూడి సతీష్, మలిరెడ్డి బుచ్చిరాజు, పబ్బినీడి ఈశ్వరావు, జనసేన నాయకులు, క్రియాశీలక వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు అల్పాహారాన్ని అందించిన అడబాల



**కాకినాడ పెన్ పవర్ మే 6 :**కాకినాడ జిల్లా దిశా కమిటీ సభ్యులు ,కాకినాడ సిటీ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ తన పెళ్లి రోజు సందర్భాన్ని పురస్కరించుకొని తొమ్మిదో డివిజన్లో మున్సిపల్ సానిటరీ సిబ్బందికి అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వివాహ,జన్మదిన వేడుకల కోసం ధనాన్ని వృధా చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు సహాయాన్ని అందించాలని జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుని శిరసావహిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి పారిశుధ్య కార్మిక సోదర సోదరీలు చేసే సేవ విలువ కట్టలేనిదని అన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.

## 7 వ వార్డు టిడిపి కమిటీ ఎన్నిక.



**మండపేట. పెన్ పవర్.మే 6 :**వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి మండపేట 7 వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్ పేర్కొన్నారు. పార్టీ కమిటీ నిర్మాణం లో భాగంగా మండపేట 7 వ వార్డు టిడిపి కమిటీ ఎన్నిక లు జరిగాయి. ఈ సందర్భంగా వార్డు అద్యక్షులు గా తొత్తరమూడి ఇస్రాయిల్ , కార్యదర్శి గా తవిటిక లక్ష్మణ్( నిషిత్) లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్ సవరపు సతీష్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ దొరబాబు, ఏం ఏం ఆర్ పి ఎస్ అద్యక్షులు బుంగ సంజయ్ ల ఆద్వర్యంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరిని ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ ఛైర్మన్ ప్రకాష్ లు అభినందించారు.

## ఏడాది గడుస్తున్న స్కీములు లేవు అన్నీ స్కాములే

- అక్రమ ఒప్పందాలతో ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ. పెన్ పవర్ మే 6 :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న స్కీముల సంగతి మరిచి స్కామ్ ల బాట పట్టిందని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. స్కీములు ముసుగులో స్కాములు చేస్తూ నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారని జగన్ పాలనలో ప్రతి ఒప్పందంలోను పారదర్శకత కనిపిస్తే నేడు చంద్రబాబు ప్రభుత్వంలో పారదర్శకత లోపించి దోపిడీ మోసం కనిపిస్తున్నాయని అన్నారు. ఇసుక మాఫియా, మట్టి మాఫియా,లిక్కర్ మాఫియా, రాజధాని నిర్మాణాల్లో అంచనాలు ఊహించనంత విధంగా పెంచి ప్రజాధనాన్ని దోచుకోవడం చూస్తున్నామని అన్నారు. తాజాగా లంచాలు తీసుకుంటూ అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకొని ప్రజలకు చంద్రబాబు షాక్ ఇచ్చారని అన్నారు. యాక్సిస్ సంస్థ నుంచి ఏడాదికి 210 కోట్ల యూనిట్లు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని ఇది గత ప్రభుత్వంలో జగన్ చేసుకున్న సెకీ సంస్థతో చేసుకున్న ఒప్పందంతో పోలిస్తే ఒక్కో యూనిట్ మీద 2.10 అదనంగా ఖర్చు చేస్తున్నట్లు లెక్క అని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ నిజాయితీ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని మనస్తత్వం కనిపిస్తే తాజా ఒప్పందంలో ప్రజా ఖజానాను దోచేస్తున్న చంద్రబాబు నైజం అర్థమవుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ అవసరాలకు 30 ఏళ్ల పాటు డోకా లేకుండా రైతులకు పగటి పూటే 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించేలా కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో 7వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని యూనిట్ 2.49కే అందించేలా ఒప్పందాన్ని కుదుర్చుకొని లక్ష కోట్లకు పైగా ప్రజాధనాన్ని జగన్ ఆదా చేశారు అని అన్నారు. దీనిని కుంభకోణంగా వర్ణించిన కూటమి ప్రభుత్వం నేడు యూనిట్ విద్యుత్ ను ఏకంగా 4.60 చొప్పున కొనుగోలు చేసి ప్రజలపై భారాన్ని మోపిందని అన్నారు. లంచాల కోసం అవినీతి కోసం బరితెగించి భారీ ధరకు కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం ద్వారా చరిత్రలోనే అతిపెద్ద స్కాంకు చంద్రబాబు ప్రభుత్వం పాల్పడుతుందని ఆమె విమర్శించారు యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో చంద్రబాబు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం యూనిట్ 4.60 చొప్పున ఉంటే జగన్ ప్రభుత్వం సఖి ఒప్పందంతో పోలిస్తే 2.10 అదనంగా ఖర్చు చేసినట్లు అవుతుందని ఈ భారం అంతా ప్రజలపైనే పడనుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. యూనిట్ విద్యుత్తు రూ. 1.9కే వస్తుంటే జగన్ ప్రభుత్వం రూ. 2.10 తో ఎందుకు ఒప్పందం చేసుకుంటుందని ప్రచారం చేసిన నాటి ప్రభుత్వ పెద్దలు ఎల్లో మీడియా రూ. 4.6కి యూనిట్ కరెంటు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమని ప్రశ్నిస్తారని ఆమె సవాల్ విసిరారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచం ఇంకా తగ్గిస్తాం గత జగన్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది ఐదేళ్లలో 1.29 లక్షల కోట్లకు పైగా నష్టం జరిగింది అంటూ ఎన్నికల ముందు ఆ తర్వాత శ్వేత పత్రంలో

విమర్శలు చేసిన సీఎం చంద్రబాబు ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇప్పటికే గ్రహించారని పేర్కొన్నారు.

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న ట్రాన్స్ పోర్ట్ రంగం

ట్రాన్స్ పోర్ట్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం




**కాకినాడ. పెన్ పవర్ మే 6 :**మే 20 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు ట్రాన్స్ పోర్ట్ సంఘాలు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు.

మంగళవారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిఐటియు , ట్రాన్స్ పోర్ట్ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి సిఐటియు సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో ట్రాన్స్ పోర్ట్ రంగం పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహన సవరణ చట్టం, గత సంవత్సరం పార్లమెంటులో ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో కొన్ని సెక్షన్లు డ్రైవర్ల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో ఉన్న డ్రైవర్లకు ప్రమాదం జరిగితే వారి కుటుంబ సభ్యులకు ఆదుకోవడానికి ప్రభుత్వం కనీసమైన సంక్షేమ పథకం కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. తాజాగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్, బేరసారాల హక్కు, ఉద్యమించే హక్కు కూడా కాలరాస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు పిలుపు ఇస్తోందన్నారు.

ఈ సమావేశంలో ఆటో యూనియన్స్ నాయకులు నురుకుర్తి ప్రకాశరావు, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలిపే శ్రీనివాస్, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు వాలిశెట్టి శ్రీనివాస్, మినీ గూడ్స్ వ్యాన్ నాయకులు టి. రాము తదితరులు మాట్లాడుతూ ఫిట్ నెస్ కోసం పలుమార్లు చలనాలు తీయాల్సి వస్తుందన్నారు. గ్రీన్ ట్యాక్స్ పేరుతో వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోందన్నారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు, స్పేర్ పార్ట్ లో ధరలతో నిరంతరం ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులు సతమతమవుతున్నారని తెలిపారు. ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల ఆగడాలు కూడా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మె అనంతరం దశలవారీగా ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు.

మే 20 న వాహనాలు నిలుపుదల చేసి కాకినాడ మెయిన్ రోడ్ హెడ్ పోస్టాఫీసు నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులు పాల్గొనాలని తీర్మానం చేసారు. ఈ సమావేశానికి పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా కె. సత్తిబాబు వందన సమర్పణ చేశారు. సిఐటియు నాయకులు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకటరమణ లతో పాటు నక్కా కృష్ణ, డి. దుర్గారావు, సిహెచ్. రాంబాబు, ముత్యాలు, పి.సత్యనారాయణ, ఐ. శ్రీను, మట్టా చిన్ని, దుర్గా ప్రసాద్, చంద్రరావు, తిరుపతి రెడ్డి, గణేష్, దొరబాబు, స్వామి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి లో ఇద్దరు యువకులు గల్లంతు.

- ఇద్దరు మృతి.
- మండపేట లో విషాదం.



**మండపేట. పెన్ పవర్.మే 6:**మండపేట కు చెందిన ఇద్దరు యువకులు కపిలేశ్వరపురం మండలం ధనమ్మ మర్రి వద్ద గోదావరి లో ఈత కు దిగి గల్లంతయ్యారు. దీంతో మండపేట లో విషాదఛాయలు అలుముకున్నాయి. మండపేట 27 వ వార్డు పార్థసారథి నగర్ లో నివసిస్తున్న మొండెం రాంబాబు( 35), మండపేట శ్రీ నగర్ కాలని కి చెందిన దాసరి సాయి రామ్ మరో ఇద్దరి తో కలిసి మంగళవారం దనమ్మ మర్రి వెళ్ళారు. అక్కడ గోదావరి లో ఈత కు దిగారు. రాంబాబు , సాయిరామ్ లు నీటి ప్రవాహం లో కొట్టుకుపోయారు. వీరి మృతదేహాలు లభ్యం అయ్యాయి.

కాగా రాంబాబు మండపేట బంగారు షాప్ లు వద్ద పట్టీలు పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య , కుమార్తె ఉన్నారు . కాగా సాయి రామ్ చార్టర్డ్ అకౌంటడ్ కోర్సు పూర్తి చేసి ఆంధ్ర బ్యాంక్ వీధి లో వున్న ప్రైవేట్ చార్టర్ అకౌంటెన్సీ లో పనిచేస్తున్నాడు. వీరు ఇద్దరు మృతి చెందటం తో ఆయా కుటుంబాలు విషాదం లో మునిగాయి.

## బకాయి జీతాలు ఇప్పించండి

జిజిహెచ్ సూపరింటెండెంట్ కు శానిటేషన్ వర్కర్స్ వినతి



**కాకినాడ,పెన్ పవర్ మే 6 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ బకాయి ఉన్న 2 నెలల జీతాలు ఇప్పించాలని మంగళవారం మధ్యాహ్నం జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిఐటియు నగర నాయకులు పలివెల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో 20వ తేదీ దాటిన తర్వాతనే జీతాలు చెల్లించడం పరిపాటిగా మారిపోయిందన్నారు. 2024 మే నెలలో కాంట్రాక్ట్ గడువు ముగిసినా జీతాలు పెంచకుండా పాత కాంట్రాక్ట్ నే కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. దీనివల్ల కార్మికులు నష్టపోవడం జరుగుతుందన్నారు. సకాలంలో జీతాలు చెల్లించక పోవడం వల్ల కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సూపరిండెండెంట్ వారు జోక్యం చేసుకొని బకాయి ఉన్న రెండు నెలల జీతాలు తక్షణమే కార్మికుల ఖాతాలకు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. శేషు, జె. లక్ష్మీప్రియ, ఆర్. రమేష్, ఎస్.వాసు, బి. శ్రీకాంత్, కృష్ణ వేణి, సిహెచ్. పుష్ప, ఎం. కుమారి, రమణమ్మ, ముత్యాల రవి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ కు పెద్ద పీట.

జిల్లా పంచాయితీ అధికారి పర్యటన.

**మండపేట. పెన్ పవర్. మే 6:**పారిశుధ్య నిర్వహణ కు పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి డి శాంతా లక్ష్మి పేర్కొన్నారు. మండపేట మండలం ద్వారపూడి, తాపేశ్వరం, ఏడిద గ్రామపంచాయతీ ల్లో ఆమె మంగళవారం పర్యటించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ సెంటర్లలను తనిఖీ చేశారు. ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ లను తనిఖీ చేసారు. షెడ్ ల నిర్వహణ పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఇంటింటికి చెత్త సేకరణ లో భాగం గా సోమవారం నుండి శు క్రవారం వరకు తడి చెత్తను శని ఆదివారం లలో పొడి చెత్తను వేరుచేసి హరిత రాయబారులకు అందించాలని కోరారు. ఐటీసీ సెంటర్ నిర్వాహకులు పాల్గొని ఐటీసీ సెంటర్ కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంచాయితీ ల్లో పారిశుధ్య లోపం వస్తె చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చే వర్ష కాల సీజన్ లో ప్రతి గ్రామంలో పరిశుభ్ర వాతావరణం ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ డి శ్రీనివాసు, ద్వార పూడి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకుల వెంకట రమణ, తాపేశ్వరం కార్యదర్శి సుబ్బారావు, ఏడిద కార్యదర్శి పి శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఏడువారాల వెంకన్నకు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 6 :** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ చందన సరుకుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలిమి ఉన్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. మంగళవారం వేకువ జామున స్వామి వారి మేలుకొలుపు సేవ అలంకారోత్సవం, విశిష్ట పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామి వారిని కనులారా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మించే శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి రాజమహేంద్రవరానికి చెందిన మండవిల్లి శ్రీరామచంద్రమూర్తి పద్మిని దంపతులు, మండవల్లి వెంకట సత్య శ్యామ్ మనోహర్ వారి కుటుంబ సభ్యులు 54,199 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు, చందన వెంకన్న చిత్రపటాన్ని అందించారు.


# కిషోర్ వికాసం బాలికలకు బంగారు భవిష్యత్ లాంటిది:సిహెచ్ మైథిలి



**పెనుమంట్ర, పెన్ పవర్,మే-06:**కిశోర బాలికలకు కిశోర వికాసం బంగారు భవిష్యత్తు లాంటిదని ఆచంట మహిళా పోలీస్ సిహెచ్ మైథిలి అన్నారు. మంగళవారం ముత్యాలమ్మ చెరువు గట్టు అంగన్వాడి సెంటర్ నందు కిషోరి వికాసం కార్యక్రమం పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
సమాజంలో కిషోర్ బాలికలు పలు రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కిషోర్ బాలికల్లో చైతన్యం తీసుకురావడానికి కిషోరి వికాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. సమాజంలో కిశోరీ బాలికలు పలు రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని, తెలిసి తెలియని వయసులో ప్రేమ పేరుతో మోసపోతున్నారని, ఆపై సమాజంలో తలెత్తుకు తిరుగలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మరికొందరు బాలికలు బాలివాహాలకు బలైపోతున్నారని అన్నారు. రుతుక్రమ పరిశుభ్రత లింగ అసమనత బలం హక్కులు రక్షణ విద్య తదితర అంశాలపై వేసవి సెలవుల్లో క్యాలెండర్ గా రూపొందించి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వీటిని బాలికలు సద్విని చేసుకోవాలని ఆమె కోరారు. యుక్త వయసులో ఉన్న బాలికల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరీ వికాసం ఎంతో అవసరం అన్నారు. బాలికలకు బాల్య వివాహాలు ఫోక్సో చట్టం వ్యక్తిగత శుభ్రత సైబర్ నేరాలు మొబైల్ వాడకం వంటి నేరాలపై గ్రామస్థాయిలో కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వైట్ల ఉషారాణి, మంగ లక్ష్మి, ఊహ జ్యోతి, గుమ్ములూరి చిట్టి కాసులు, డి రత్నకుమారి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న సోమేశ్వర స్వామి వారి కళ్యాణం.





**కె గంగవరం పెన్ పవర్ మే6:** కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న రాజరాజేశ్వరి సమేత చాయా సోమేశ్వర స్వామి వారి కళ్యాణం ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో భీమశంకరం తెలిపారు. ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కే గంగవరం మండలం కొత్తకోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారి కళ్యాణం ఈనెల 8న అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజుచౌదరి, ఆలయ అర్చకులు సుదర్శన దొరబాబు తెలిపారు.

# వి.ఆర్.పురంలో ఆర్.అండ్.ఆర్.గ్రామ సభ





● ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.మే 6:**మండలంలోని వి.ఆర్.పురం జడ్.పి.పి.ఎస్.ఎస్.పాఠశాల ప్రాంగణంలో మంగళవారం చింతూరు ఐ.టి.డి.ఎ.ప్రాజెక్టు అధికారి,అపూర్వ భరత్,ధవళేశ్వరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్,అధికారి ద్వారా ఆర్.అండ్.ఆర్.గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో అర్హులు అనర్హుల జాబితాలను ప్రజా ప్రతినిధులు,అధికారుల నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించారు.ఈ గ్రామ సభలో ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు మాట్లాడుతూ వి.ఆర్.పురం మండల కేంద్రంలో మొత్తం 1704 పి.డి.ఎఫ్.లు గుర్తించారు.వాటిలో 1481 పి.డి.ఎఫ్.లు అర్హులుగా 223 అనర్హులుగా గుర్తించడం జరిగిందని,తెలిపారు.తదుపరి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, ధవళేశ్వరం వారు మాట్లాడుతూ ఆర్.అండ్.ఆర్. నిర్వాసితులకు ఇచ్చే ప్రక్రియను యదార్థంగా తెలిపారు. అనర్హుల ఎవరు కూడా ఆందోళన చెందవద్దు అని సూచించారు.విధంగా గ్రామ సభ జరిగిన నాటి నుండి 15 రోజుల వరకు నిర్వాసితులు నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,నిర్వాసితులకు తెలిపారు. తదుపరి ఇదే గ్రామసభలో అనర్హుల నుండి అర్హుల అండ్ అనర్హుల జాబితాలో పేర్లు లేని వారి నుండి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చివరి వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగినది.ఈ గ్రామ సభలో స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు వివరణ ఇవ్వటం జరుగుతుందనిఅన్నారు.ఈ గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,లు,తహశీల్దార్లు,ఎంపీడీవో లు,రెవెన్యూ పంచాయతీ రాజ్ సిబ్బంది.వివిధ అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం





**కాజులూరు,పెన్ పవర్,మే6:** మండల పరిధిలోని జగన్నాధగిరి,ఆర్యవటం గ్రామాల్లో మంగళవారం తాళ్లరేవు ఐసీడీఎస్ ఆదేశాలమేరకు గొల్లపాలెం సెక్టార్ జగన్నాధగిరి గ్రామ పంచాయతీలో కిశోరి వేసవి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఎస్ .బి. మాణిక్యాంబ బాలికలకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ మాణిక్యాంబ మాట్లాడుతూ 11-18 సంవత్సరాల బాలికలు రుతుక్రమ సమయంలో పరిసుభ్రత పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిసుభ్రత చాలా అవసరం అన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉ oదన్నారు. కావున బాలికలు అ సమయంలో మరింత జాగ్రత్తలు వహించాలని సూచించారు.కోశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జగన్నాధగిరి, అర్యవటం గ్రామాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ మహిళలకు రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పద్ధతులపై పూర్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఎన్.చిన్నబాబు,వీవోఏ సూర్యవేణి,అంగన్వాడీ కార్యకర్తలు. కిషోర్ బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి నియోజకవర్గంలో ఉపాధి కల్పనకు కృషి చేయండి



ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**చింతలపూడి, పెన్ పవర్, మే:6:**మెట్ట ప్రాంతమైన చింతలపూడిలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ కోరారు, హైదరాబాదులో ప్రముఖ పారిశ్రామికవేత్త, హెట్రో డ్రగ్స్ అధినేత మరియు రాజ్యసభ సభ్యులు అయిన పార్థసారథి రెడ్డిని కలసి పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను విశదీకరించారు చింతలపూడిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం ద్వారా పారిశ్రామిక వేత్తలకు కావలసిన అన్ని సదుపాయాలను సింగల్ విండో ద్వారా కల్పించడానికి చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు, నియోజకవర్గ పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని రోషన్ కుమార్, పార్థసారధి రెడ్డి వివరించారు,కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఉన్నారు.

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**దెందులూరు, పెన్ పవర్, మే:6:**దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి పిర్యాదు లు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,ఈ సందర్భంగా ఈనెల ఏడవ తేదీ నుంచి 14వ తేదీ వరకు ద్వారకాతిరుమల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా జరగనున్న వైశాఖమాస బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కి అందజేశారు,అనంతరం ఏలూరు ఎంపీ పుట్ట శ్రీ పుట్ట మహేష్ యాదవ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు,అనంతరం నియోజకవర్గాల పరిధిలోనీ కలకత్తా చెన్నై జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి,ఎంపీ పుట్టా మహేష్ యాదవ్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు,ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చర్చించారు,ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గం కూటమి నాయకులతోపాటు జాతీయ రహదారుల పోలీసులు, రవాణా శాఖ, అధికారులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్. ఎస్సై సతీష్

**గోపాలపురం, పెన్ పవర్, మే 6.** ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు గోపాలపురం ఎస్సై కి సతీష్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం గోపవరం గ్రామానికి చెందిన ఒక మహిళ ఇంట్లో వంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి ఆమెను చేయడానికి ప్రయత్నించారన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ముద్దాయిని కొవ్వూరు కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ 14 రోజులు రెమ్మేండ్ విధించారు అన్నారు.

# చింతమనేని నాయకత్వంలో ఉత్సాహంగా సాగుతున్న గ్రామ పార్టీ కమిటీల నియామకం





**దెందులూరు, పెన్ పవర్, మే:6:**చల్ల చింతలపూడి, ముప్పవరం, రామారావు గూడెం, మేదిన రావు పాలెం, గ్రామాల్లో పర్యటించి టీడీపీ నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల సమక్షంలోనే ఆయా గ్రామ పార్టీల కమిటీలను నియమించి, నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్
ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన ప్రజానాయకుడు, ఎమ్మెల్యే కి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు,ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం అందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరువు చేయడంతో పాటు, గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సారథ్యంలో అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగుతామని నూతనంగా ఎంపికైన కమిటీల సభ్యులు తెలిపారు,ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీలకు పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు,
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిఓ నెం.3 అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం

కూటమి ప్రభుత్వంపై వైసీపీ మండలాధ్యక్షుడు గిరి ప్రసాద్ మండిపాటు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 6:**ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఉద్యమాలు చేస్తున్న ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మీద ఆరోపణలు మోపడం కూటమి ప్రభుత్వానికి తగదని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. జిఓ నెంబర్ 3 అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు.జిఓ నెం.3ను అమలు చేయాలని చేపట్టిన ఉద్యమాలను అవహేళన చేస్తూ కూటమి నేతలు మాట్లాడటం శోచనీయమని గిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గిరిజనుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేశారు.వైసీపీ హయాంలో జిఓ నెం.3 రద్దు చేయడం, ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం, తర్వాత కేబినెట్ చర్చల అనంతరం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం జరిగినదని వివరించారు. అయితే సుప్రీం కోర్ట్ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చిన విషయం కూటమి నేతలు గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు.అరకు బహిరంగ సభలో జిఓ నెం.3పై హామీ ఇచ్చిన కూటమి, ఇప్పుడు అమలులో వెనకడుగు వేయడం గిరిజనుల ఆశలపై నీళ్లు చల్లించడమేనని మండిపడ్డారు.గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలు, పార్టీలపై విమర్శలు చేయడం మానుకోవాలని, వారి పోరాటాన్ని మన్నించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి రీమల బాలకృష్ణ, కల్చరల్ వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంతల చంటిబాబు, మండల నాయకులు పాతూని లక్ష్మణ్, ముప్వల చిన్నబ్బాయి, జోభ స్వామి నాదం, వంతల రాజా రావు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో వీఆర్వో దుర్మరణం ..

● మరో వ్యక్తికి తీవ్ర గాయాలు..





**కురుపాం / జియ్యమ్మ వలస, పెన్ పవర్, మే -06.**బైకు ప్రమాదంలో వి.ఆర్. ఓ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే జియ్యమ్మవలస మండలంలోని వనిజ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు తమ్ముడు నిమ్మక విజయానంద్(45) బైక్ పై వెళ్తూ యాక్సిడెంట్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు విజయానంద్ స్వస్థలం వనిజ గ్రామం కాగా కొంతకాలంగా పార్వతీపురంలో నివాసం ఉంటూ అక్కడ నుండి ఉద్యోగరీత్యా వీరఘట్టం మండలం కత్తులకవిటి విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం వనజ గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్లి రాత్రి అక్కడే ఉండి మంగళవారం ఉదయం బయలుదేరి తన పల్సర్ బైక్ పై వస్తుండగా సుమారు 6.45 నిమిషాల సమయంలో తురక నాయుడువలస- ఇటుక గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై తురక నాయుడు వలస గ్రామానికి చెందిన గొర్లి సురేష్ ఎప్పటిలాగే వాకింగ్ కు వెళుతూ తిరిగి వస్తుండగా వెనుక నుండి విజయానంద్ వచ్చి సురేష్ ను ఢీకొనడంతో బండి అదుపుతప్పి పల్సర్ బైక్ హ్యాండ్ లో విజయానంద్ తల ఇరుక్కుపోయి ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సురేష్ తన తమ్ముడికి ఫోన్ చేసి తెలియజేయడంతో తురక నాయుడువలస నుండి గ్రామస్తులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని జి.ఎం. వలస పోలీసులకు సమాచారాన్ని అందించారు. అనంతరం ఎస్సై తన సిబ్బందితో వచ్చి జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం గొర్లె సురేష్ ను 108 సహాయంతో చికిత్సకు ఏరియా ఆసుపత్రికి తరలించి విజయానంద్ మృతదేహాన్ని పోస్టుమార్టం కు జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై . ఎన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు అనంతరం కేసు నమోదు చేశారు.చనిపోయిన విజయనంద్ కు నిమ్మక భారతి, నిమ్మక సునీత ఇద్దరు భార్యలు, మానస, కీర్తన, గీతిక ముగ్గురు కుమార్తెలతో పాటు పోషిత అనే కుమారుడు ఉన్నాడు..

# ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం చేసిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం.మే 6.పెన్ పవర్:**ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ %ద% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి.సన్మానం చేసి, అభినందించారు.

మంగళవారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు మండల విద్యాశాఖ వారు అభినందించి విద్యార్థులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోక జగదీశ్వరి మాట్లాడుతూ.పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రదర్శన అందించినందుకు చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి పది మందికి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను మరొక్కసారి పేరుపేరునా నా యొక్క అభినందనలు అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఎదురెళ్లి మంచి మార్కులు సాధించినందుకు చాలా గర్వంగా ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థి విద్యార్థులు.మరింత ఉన్నత చదువులు అభ్యసించాలని. ఎమ్మెల్యే ఈ సందర్భంగా కొనియాడారు. అలాగే విద్యార్థుల కష్టం ఎంతుందో చదువు చెప్పే ఉపాధ్యాయులు కష్టం కూడా ఒక విద్యార్థిని తీర్చిదిద్దాలంటే దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని.ఆ కష్ట ప్రతిఫలమే ఇది.అని ఆమె అన్నారు. అలాగే ఉపాధ్యాయులు మరియువిద్యార్థుల తల్లిదండ్రులు.ఎమ్మెల్యేను చిరు కానుకతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్. డి.ఈ.ఓ .యన్.టీ నాయుడు, డిపూటీ డీ.ఈ.వో.జ్ఞాన ప్రకాష్, ఏ.టి.డబ్ల్యూ.ఓ.సురేష్, విద్యా కమిటీ చైర్మన్.సొంపినా రాజేష్, ఎం.ఈ.ఓ-1 చంద్రశేఖర్. ఎం.ఈ.ఓ-2 భీముడు, ఎం.పి.డి.ఓ.సాల్మన్ రాజ్, ఎమ్మార్వో.ఎన్ శేఖర్, విశ్రాంతి ఉపాధ్యాయులు.హరి ప్రసాద్, జగన్నాథ్ రావో.మండలంలోని 13 పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్స్.ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలకు పర్మినెంట్ చెయ్యాలి





- కనీస వేతనం 26వేల రూపాయల వేతనాలు చెల్లించాలి.
- లబ్బూరు, కిలగాడ పిహెచ్సి పరిధిలో గల ఆశ కార్యకర్తలతో సమావేశం.
- లేబర్ కోడ్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 20 తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 06.**ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, లేబర్ కోడ్ రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలో గల లబ్బూరు, కిలగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల ఆశ కార్యకర్తలతో, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20 తేదీన 4 లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా కోడ్ రద్దు చేయాలని జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్ల కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్, వారాంతపు సెలవులు ఇచ్చి ప్రోత్సహించాలని, ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకులు విపరీతంగా పెరగడంతో చాలిచాలని ఆదాయంతో ఆశ కార్యకర్తలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశలకు రికార్డులతో పాటు నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. కార్మిక వర్గ చట్టాలు రక్షణకై ఈనెల 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈనేపథ్యంలో ఆశా కార్యకర్తల పలు సమస్యలపై ముద్రించిన సమ్మె నోటీసు లబ్బూరు పిహెచ్సి హెచ్ వి భాగ్యవత్తి కు, కిలగాడ పిహెచ్సి ఎంపిహెచ్ ఓ సుబ్రహ్మణ్యంకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కిముడు శాంతమ్మ, ఎస్ జయసుధ, రాధ, సుభద్ర, పద్మ, కె సరస్వతి, పి కవిత, పి సత్యవతి, పి మల్లమ్మ, జెమా, జాన్మోతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా -ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి..





**కురుపాం, పెన్ పవర్,మే -5:** నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి రామచంద్రరావు ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనాధుడు ఆధ్వర్యంలో ఆంధ్రా- ఒడిషా సరిహద్దు ప్రాంతాలైన కెరడ, వనజ తదితర గ్రామాల్లో రాయగడ ఎక్సైజ్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు.

ఈ సందర్భంగా కురుపాం ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ 45 డ్రమ్ములలో నిల్వ ఉంచిన 9,500 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేసి 460 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు.

గ్రామాల్లో అక్రమంగా నాటుసారా, మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.

ఈ దాడుల్లో విజయనగరం, మన్యం జిల్లాల టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

# జీవో 3 పునరుద్ధరించి గిరిజనులకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించాలి

– ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కో- ఆర్డినేటర్ వెంగడ జగన్.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 06.** ఆదివాసి ప్రత్యేక డిఎస్సి పై ఈనెల 8న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి మెగా డిఎస్సి నుంచి ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి వాటితో గిరిజనులకు ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కో-ఆర్డినేటర్ వెంగడ జగన్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలో గల పనసపుట్టు పంచాయతీ పరిధిలోని గిడ్డులపుట్టు, బొడ్డపడ, ఒంటిపుట్టు తదితర గ్రామాల్లో పర్యటించి నిరుద్యోగులతో కలిశారు. జీవో 3 రద్దుతో గిరిజన ప్రాంతంలో జరిగిన నష్టాన్ని నిరుద్యోగులకు వారు వివరించి చైతన్యపరిచారు. తక్షణమే స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జీవో 3 పునరుద్ధరణ చేయాలని, ప్రత్యేక డిఎస్సి- ఆదివాసీ హక్కు అంటూ పలు నినాదాలు చేశారు. అనంతరం ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కో- ఆర్డినేటర్ వెంగడ జగన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సిలో గిరిజన నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. మెగా డిఎస్సి తో గిరిజన అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై, కోల్పోతున్న ఉపాధ్యాయ పోస్టులు, జీవో 3పునరుద్ధరణ, గిరిజనులకు నూరుశాతం ఉద్యోగాల కల్పనకు, ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలపై రాష్ట్ర కేబినెట్ లో చర్చించి గిరిజన డిఎస్సి ఆర్డినెన్స్ జారీ చేయాలని, జీవో నెం. 3 కు బదులుగా దానికి ప్రత్యామ్నాయ జీవో ను తీసుకొచ్చి డిఎస్సి లో షెడ్యూల్ ఏరియా ప్రాంత గిరిజనులకు నూరు శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక నిరుద్యోగుల చేత భర్తీ చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు. కేబినెట్ సమావేశంలో ఎటువంటి స్పష్టత రాకపోతే ఈ నెల 9న భవిష్యత్ కార్యాచరణ రూపొందించిన ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అలాగే మండలంలో ఉన్న నిరుద్యోగ యువత యువకులందరు ఏకమై ఉద్యమాలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస పడాల్, పి.సత్తి, పి.ప్రవీణ్ కుమార్, పి.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా వ్యాస రచన మరియు డిబేట్ ...

**కురుపాం, పెన్ పవర్, మే -06,**అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా యస్ సొసైటీ ఆధ్వర్యంలో దుడ్డుఖల్లు పంచాయితీ కొత్తవలస గ్రామంలో మంగళవారం వ్యాస రచన, డిబేట్ ను నిర్వహించారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 7/5/1924 న అమరుడైనారు అంటే వంద సంవత్సరాలు పూర్తి అయిందని అలాంటి స్వతంత్ర సమరయోధుడు , గిరిజన బడుగు జీవుల కోసం ఉద్యమించిన గొప్ప వీరుడు ఎందరో గిరిజన యువతను స్వతంత్ర సమరం వైపు నడిపిన వ్యక్తి , అలాంటి మహనీయుని వంటో వర్ధంతి సందర్భంగా ఆయన పోరాటాలు, ఆయన త్యాగాన్ని స్మరించుకోవడం ఎంతో అవసరం . ఈ సందర్భంగా ఆయననీ స్మరిస్తూ వ్యాస రచన, వక్తృత్వ ( డిబేట్), డ్రాయింగ్ పోటీలు నిర్వహించటం జరిగింది వారికి యస్ సొసైటీ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వటం జరిగింది.విప్లవ వీరుడు గురించి గిరిజన యువత కి అవగాహన రావాలి అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని యస్ సొసైటీ పేక్ గౌస్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు మరణించినా ఆయన ఆశయాలు గిరిజన యువత ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తవలస యువత మరియు మాజీ సర్పంచ్ కద్రక .కమలమ్మ స్థానిక ఉపాధ్యాయులు చిన్న రావ్ పాల్గొన్నారు.



# పోత్తూరు కొండలరావును పరామర్శించిన ఎంపిటిసి నాగమణి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మే 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ చెరపల్లి గ్రామంలో ఉంటున్న తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు కొండలరావును పాడేరు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి సూచనల మేరకు జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్స్ డ్రైన్ సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గణబాబు హామీ





**గోపాలపట్నం, పెన్ పవర్, మే 6 :** జీవీఎంసీ 91వ వార్డు, పాత గోపాలపట్నం అపార్ట్మెంట్స్ డ్రైన్ సమస్య రైల్వే డిపార్ట్మెంట్స్ ముడిపడి ఉందని, ఆ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుని కోరారు. డ్రైన్ ఔట్లెట్ రైల్వే స్థలంలో నిర్మించడానికి సంబంధిత రైల్వే జీవీఎంసీ మరియు అధికారులతో సమన్వయపరిచి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మేయర్ పీలాను మర్యాదపూర్వంగా కలిసిన బెహరా భాస్కర రావు



గోపాలపట్నం, పెన్ పవర్, మే 6 : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుని బెహరా భాస్కరరావు, ముస్లిం సోదరులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 92వ వార్డు వెంకటాపురంలో ముస్లింలకు స్మశానం మరియు కమేల, కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని అలాగే ఎస్ సి బి సి కాలనీ, వెంకటాపురంలలో రోడ్లు మరియు కల్వర్టులను ఏర్పాటు చేయడానికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగూర్, షేక్ బురాన్, షేక్ రెహమాన్, యాసీన్, షేక్ నబీసా, షేక్ బాబ్జి, మస్తాన్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపి నాయకుడు అప్పారావు కు ఘన నివాళులు అర్పించిన డా . కేఎన్ఆర్



**గాజువాక పెన్ పవర్, మే 06** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం బిజేపి కోకన్వీనర్ సోంబాబు మావయ్య జనపరెడ్డి అప్పారావు మంగళవారం మధ్యాహ్నం నడుపూరులో ఆయన నివాసంలో మరణించారు. ఆయన మృత దేహానికి బిజేపి కన్వీనర్ డా . కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా మీడియా పేనలిస్ట్ గూటూరు శంకరరావు మండల ఇంచార్జ్ నాగేశ్వరరావు తదితరులు అప్పారావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అప్పారావు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని సోంబాబు తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.

అంతిమ యాత్రలో నాయకులు రౌతు గోవింద్,మంత్రి శంకర్ నారాయణ,కిలాని ముసలయ్య,సురేష్, అప్పారావు,రామునాయుడు , వారి కుటుంబ సభ్యులు ,బారీగ గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేర విచారణను మెరుగుపరచడంలో ఫోరెన్సిక్ ఆధారాల పాత్ర కీలకం



డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్




**అనకాపల్లి, పెన్ పవర్, మే 6 :** నేరాల దర్యాప్తులో ఆధునిక శాస్త్రీయ విధానాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి పట్టణంలోని శంకరం జీవీఎంసీ హాల్లో (గుండాల జంక్షన్) జిల్లా పోలీసులు ఒకరోజు సమీక్షా సమావేశం మరియు శిక్షణా వర్క్షాప్ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నిర్వహించారు. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, 'చైన్ ఆఫ్ కస్టడీ' పాటించాల్సిన విధానాలను అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే, దర్యాప్తు అధికారులు, ఫోరెన్సిక్ వైద్యులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ శిక్షణ ద్వారా నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మరియు ఎఫ్.ఎస్.ఎల్ డైరెక్టర్ పాల్ రాజు మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం దర్యాప్తు నాణ్యతను పెంచడంలో దోహదపడుతుందన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల సూచనలు, మార్గదర్శకాలు అధికారులకు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. వర్క్షాప్లో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, విషపదార్థాలు (టాక్సికాలజీ), డిజిటల్ ఆధారాలు, సైబర్ నేరాల పరికరాలు, ఆడియో–వీడియో ఫుటేజ్, డీఎన్ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలు వంటి ఆధారాల సేకరణ, ప్యాకింగ్, భద్రపరచే విధానంపై శిక్షణ ఇచ్చారు. సంబంధిత ఆధారాలతో పాటు పంపించాల్సిన డాక్యుమెంటేషన్ గురించి కూడా సూచనలు అందించారు. ఈ శిక్షణను ఆర్.ఎఫ్.ఎస్.ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగరాజు, శాస్త్రీయ సహాయకులు ఎం.రాంబాబు, పి.వి.ఎస్.బి.చలపతి, ఇ.కిరణ్ కుమార్లు నిర్వహించారు. వారు అధికారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, ఫోరెన్సిక్ వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, విజయ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు మరియు జిల్లా సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.





# ఘనంగా సిపిఐ పెందుర్తి మండల ఏరియా సమితి 2వ మహాసభ



మండల సమితి కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్





**పెందుర్తి, పెన్ పవర్, మే 6 :** సిపిఐ పెందుర్తి మండల ఏరియా సమితి 2 వ మహాసభలు సుజాతనగర్, బర్డన్ నగర్ కాలనీలో సీనియర్ పార్టీ సభ్యులు వై.త్రినాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ఈ ప్రాంత సిపిఐ శాఖల నుంచి 46 మంది ప్రతినిదులు హాజరయ్యారు. అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు మాట్లాడుతూ నియోజకవర్గం మండల ప్రాంతం ప్రజలు అన్ని రాజకీయా పార్టీలను ఆదరిస్తారని అన్నారు. సిపిఐ నుంచి పూర్వం పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మానం ఆంజనేయులు గెలుపొందిన తర్వాత వేలాది మంది నిరుపేదలకు ఇళ్లు కల్పించారని, ముదపాక, ఇతర ప్రాంతాల్లో రైతులకు కొన్ని ఎకరాల భూములను పంచిన ఘనత ఆయనకు సొంతమని కొనియాడారు. ఈ చోట నుంచే జాతీయ స్థాయిలో కొన్ని పార్టీల్లో నేతలు గుర్తింపు పొందారని, మానం ఆంజనేయులు కూడా కాల్ టాక్స్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో పోరాటాలు నిర్వహించి సిపిఐలో జాతీయ నాయకులగా గుర్తింపు పొందారని స్పష్టం చేశారు. మహాసభలో ప్రతినిధులను ఉద్దేశించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. ప్రతీ పార్టీ నాయకులు, సభ్యులు స్థానిక, ప్రజా సమస్యలపై రాజీలేని,అలుపెరగని పోరాటాలకు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాట్లడుతూ సీపీఐ విశాఖ జిల్లా 25వ మహాసభలకు మే 10న బహిరంగ సభకు కార్మికులను, ప్రజలను వందలాదిగా తరలించేందుకు నాయకత్వం అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పెందుర్తి మండలం ఏరియా సమితి నూతన కమిటి ఎన్నిక రెంటికోట శ్రీనివాస్ కార్యదర్శిగా, ఎరిపిల్లి రాంబాబు, నేతింటి అసీరి నాయుడు, మొగులు రాము, అంపవల్లి అన్నపూర్ణ, కక్కల రజినీ, ఆరుగురు ఏరియా సమితి కమిటీగా అధ్యక్షులు ప్రతిపాదించగా మిగిలిన 40 మంది ఏకగ్రీవంగా ఈ కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా మహాసభలు రెండవ రోజు ( మే 11వ) తేదీన జరగబోయే ప్రతినిదుల సభకు 10 మంది ప్రతినిధులుగా వెళ్లేందుకు ఎంపిక చేశారు. ఈ కమిటి మండల ఏరియా సమితి కేంద్రంగా ప్రజా సమస్యలపై ఇతర శాఖలను కలుపుకొని పనిచేస్తుందని జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు తెలిపారు.

## వైసిపి నూతన జిల్లా అధ్యక్షుడు కెకె రాజు కి అభినందనలు

**గాజువాక :పెన్ పవర్ ,మే 06 :**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడి గా నియమితులైన కెకె రాజు గాజువాకలో మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కెకె రాజు ని మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, రాజాన వెంకట రావు, మహమ్మద్ గౌస్, భూపతిరాజు శ్రీనివాస రాజు, పల్లా పెంటారావు, మంత్రి శంకర నారాయణ, జీలకర్ర నాగేంద్ర, చిక్కాల సత్యనారాయణ, బోని



శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన



**పెద్దాపురం, పెన్ పవర్, మే 6 :** పెద్దాపురం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్లను మంగళవారం పరిశీలించారు. స్థానిక బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థులందరి నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని ఎన్నికల అధికారులు సారా మురళీ శ్రీనివాస్, వందే విజయరాజ్ కుమార్, కె.ఎస్.నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జరుగనున్న ఎన్నికల నిమిత్తం పెద్దాపురం బార్ అసోసియేషన్ కార్యవర్గంలోని 10 పదవులకు గాను 17 నామినేషన్లు దాఖలైనట్లు చెప్పారు. అధ్యక్ష పదవికి వేదుల సుబ్రహ్మణ్యం (మణి), తటవర్తి సత్యనారాయణ, ఉపాధ్యక్ష పదవికి ఎన్.దుర్గాప్రసాద్ నామినేషన్లు దాఖలు చేశారన్నారు. జనరల్ సెక్రటరీగా ఎస్.కె. వల్లిబాబు, జాయింట్ సెక్రటరీగా కందుల వెంకటచలం, కోశాధికారిగా మడికి రాంబాబు, లైబ్రరీ సెక్రటరీకి కొండ్రు సతీష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పేరిశెట్టి బాలకృష్ణ నామినేషన్లు వేశారన్నారు. అలాగే లేడీ రిప్రజెంటేటివ్ గా సిలపరశెట్టి విశాలాక్షి, సూపర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కు దేవులపల్లి సూర్యనారాయణమూర్తి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి ఎ.వి. జనార్ధన్, సకురు దుర్గారావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ పదవికి జమ్మి వెంకట కృష్ణారావు, పలివెల చిన చంటి, వై.యు.ఎస్. గణేష్ కుమార్, వి.వి.ఎస్. నారాయణమూర్తి, లేడీ ఎగ్జిక్యూటివ్ పదవికి కాపవరపు సూర్యప్రభ నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ఈనెల 8న ఎన్నికల నిర్వహణ, అదేరోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలపై ప్రకటన ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## వైసిపి అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి పల్లా పిలుపు



**గాజువాక :పెన్ పవర్ ,మే 06 :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలన లో దగా పడిన నవ్యాంధ్రను స్వర్ణాంధ్రవైపు తీసుకు వెళ్ళేటట్లు ప్రయత్నిస్తూ ఉంటే వైకాపా శ్రేణులు అప్పుడు ఆరోపణలు చేస్తూ వికృతమైన ఆనందం పొందుతున్నారని ప్రజలు చావు దెబ్బ కొట్టిన వారికి జ్ఞానోదయం కాలేదని గాజువాక శాసనసభ్యుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ కార్యాలయంలో 86 మరియు 79 వార్డుల సంస్థ గత ఎన్నికలు నిర్వహించారు నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలికలు ఎం వి ఆర్ చౌదరి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పుచ్చ విజయకుమార్. 79 వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు. 86వ అధ్యక్షుడిగా నల్లూరి సూర్యనారాయణ 86వ క్లస్టర్ ఇంచార్జిగా వేగుంట శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా బొడ్డేటి నాగ జగదీష్ అప్పారావు ఎన్నికయ్యారు

## అల్లూరి జిల్లా జర్రెలలో వైసీపీకి బిగ్ షాక్ - 100 కుటుంబాలు తెలుగుదేశంలోకి వలస



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయితీలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది.వైసీపీ నుంచి సర్పంచ్ విరోజు నాగరాజు, మాజీ ఎంపీటీసీలు వైసీపీ నాయకులు గాలికొండ, సురకత్తి సంజవరావు రీమల గోపాలరావుతో పాటు వార్డుమెంబర్లు మరియు సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ పార్టీ మార్పు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన జర్రెల సర్పంచ్ విరోజు నాగరాజు, "గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చేరి మా పంచాయతీ అభివృద్ధికి పాటుపడదలచుకున్నాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, సీనియర్ నాయకులు ముక్కలి మహేష్, కొయ్యూరు మండలం పార్టీ అధ్యక్షులు గొలుసింగి సత్యనారాయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొర్రు రామమూర్తి, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పోటుకూరు సన్యాసిరావు, దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు,నాయకులు వండలం బాలయ్య,శోభ శ్రీను, కె. తెల్లన్నదొర, మాజీ ఎంపీటీసీలు కె. లక్ష్మణరావు, దేవుడు బాబు, పూజారి సత్యనారాయణమూర్తి, ఎం. రంగారావు, ఎన్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు



**చింతపల్లి పెన్ పవర్ మే6:**–చింతపల్లి మండలం లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి శివప్రసాద్ కి ఆశా కార్యకర్తలు సమ్మె నోటిసు ఇచ్చారు. సిఐటి నాయకులు సాగినచిరంజీవిమాట్లాడుతూఆశాకార్యకర్తలనుకార్మికులుగా గుర్తించి 26 వేల రూపాయలు ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని ఒప్పంద జీవోలను విడుదల చేయాలని. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు మే 20 నజరుగుతున్న దేశవ్యాప్తసమ్మెలో ఆశా వర్కర్లుఅందరుతెలియజేయుట గురించి కార్మికులను యజమానులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని ఆశా వర్కర్లను కార్మికులకు గుర్తించి 26000 చెల్లించాలనిఒప్పందజీవులను విడుదల చేయాలని. చట్ట పరమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకుఆరోగ్యసేవలందిస్తున్నారు ప్రభుత్వం వీరి సేవలను గుర్తించికార్మికులుగాగుర్తించాలనినియామకాలుప్రభుత్వము చేపట్టాలని కోరుతున్నాం. విధి నిర్వహణలో ప్రమాదశాత్తు అనారోగ్యంతో ఆశా వర్కర్లు చనిపోతున్నారు. ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఏజెన్సీలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశ వర్కర్లుగా మార్పు చేయాలని కోరుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని యూనియన్ కమిటీ నిర్ణయించింది ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు. మజ్జి రాంబాబు. ఆశా కార్యకర్తలు రాజేశ్వరి రవణమ్మ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## ప్రజారోగ్యమే ధ్యేయంగా ఆరోగ్య సర్వేలు నిర్వహించాలి- డాక్టర్ జగన్మోహన్



**కురుపాం / మక్కువ, పెన్ పవర్, మే6:** ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతీ ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించి సర్వే పక్కగా చేపట్టాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. మక్కువ, శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు.గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందుతున్న తీరుపై,ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించి ప్రగతి నివేదికలను పరిశీలించారు.కొత్తగా నివేదించిన ఆశా సర్వే రికార్డ్స్ పై ఏమేరకు పరిజ్ఞానం ఉందో గమనించారు.ప్రతీ గ్రామానికి సంబంధించి ఇంటింటి సర్వే,గర్భిణీ నమోదు,కాన్పు వివరాలు,కుటుంబ నియంత్రణ,సంక్రమిత/అసంక్రమిత వ్యాధులు నమోదు చేయాలన్నారు. బాల్యంలో పిల్లల ఆరోగ్య సంరక్షణ,ఎదుగుదల క్రమంలో ఆరోగ్య సమస్యలు,లోపాలు ముందుగానే గుర్తించడంపై దృష్టి సారించాలన్నారు.క్షేత్ర స్థాయిలో జ్వరాలు గుర్తించడంలో జాప్యం ఉండరాదని ఫీవర్ సర్వే పక్కగా చేపట్టాలన్నారు.దోమల నివారణకు ప్రస్తుతం కొనసాగుతున్న ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షించాలన్నారు.గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే సత్వరమే తెలిజేయడంలో ఆశ కార్యకర్తలు క్రియాశీలకంగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్,మందులు అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు.సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య%శీ%పై దృష్టి సారించాలన్నారు.వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలు మెరుగైన వైద్య సేవలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జి. హరికృష్ణ,డా ఎంవి.కిరణ్ కుమార్,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్స్ నిర్మల,రాజశేఖర్,విజయలక్ష్మీ,రత్నం,సరస్వతి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుట్టు మిషన్ల కొనుగోలులో 150 కోట్ల రూపాయల అవినీతి





- మధ్యతరగతి వెనుకబడిన మహిళల కుట్టు మిషన్లను వదలని అవినీతి పై
- విచారణ చేపట్టాలని ఆర్డిఓ కు ఫిర్యాదు చేసిన: వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 7:** కుట్టు మిషన్ల కొనుగోలు లో 150 కోట్లు రూపాయల అవినీతి జరిగిందనివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి తెలిపారు. వైఎస్ఆర్సిపి శాఖ జిల్లా మహిళాఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో భవానీ శంకర్ కు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన కుట్టు మిషన్లలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలు పై విచారణ చేపట్టను కోరుతూ మహిళా ప్రతినిధులతో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పూర్తి స్థాయి విచారణ జరిపి అవినీతిని బయటపెట్టి బీసీ మహిళలకు న్యాయం జరిగేలా చూస్తారని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యతరగతి బీసీ మహిళలకు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలుకు జీవనోపాధి కోసం ప్రభుత్వం కుట్టు మిషన్లు శిక్షణలు ఏర్పాటుచేసి కుట్టు మిషన్లు ఇవ్వడానికి జరిగిన పథకంలో సుమారు 150 కోట్ల రూపాయల భారీ కుంభకోణం స్కాం జరిగినట్టు కూటమి ప్రభుత్వం పై వస్తున్నారు ఆరోపణలు గుర్తి విచారణ చేపట్టాలని%ఎ% ఆర్డిఓను కోరినట్లు తెలిపారు.కుట్టు మిషన్లు శిక్షణ కేంద్రాల పేరు చెప్పి కోట్లు కొల్లగొట్టే ప్రయత్నం సాగుతుందని ,ఇందులో మొదటి నుంచి కూడా జరిగిన టెండర్ లో కొన్ని అనుమానాలు ఉన్నాయనీ టెండర్ పాల్గొన్న ఎల్ 1 కు కేవలం 5% పని మాత్రమే అప్పగించి ఎల్ 2, ఎల్ 3 కి సుమారు 95 శాతాన్ని పని అప్పగించడం. తక్కువ నాణ్యత గల మిషన్లను తీసుకువచ్చి 4300 విలువ చేస్తుందని చెప్పడం.కుట్టు మిషన్ కొనుగోలు చేసి, ఒక వ్యక్తి ట్రైనింగ్ గాను కాంట్రాక్టర్ అవుట్సోర్సు కు 3000 రూపాయలు కేటాయించారు. ఒక లక్ష మందికి 7300 చొప్పున 73 కోట్లు ఖర్చు అవుతుంది, కానీ 254 కోట్లు రూపాయలు బడ్జెట్ మంజూరు చేశారనీ.తొలుత 100 కోట్లతో ప్రతిపాదించిన ఈ శిక్షణ పథకం 257 కోట్లకు పెంచి సుమారుగా 150 కోట్లు తేడా తో భారీ అవినీతికి పాల్పడ్డారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మారెడ్డి,శశికళ,మాజీ మహిళా జోనల్ ఇంచార్జ్ పీలా వెంకట లక్ష్మి,దక్షిణ,ఉత్తర, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు బంగార అమ్మ,పప్పలసునీత,జోష్నా,శ్రీదేవివర్మ,శ్రీదేవి ,సుశీల,రామలక్ష్మి,నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ ప్రసాద్ పథకం నిధుల దుర్వినియోగం

**కేంద్ర రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్లు,ముఖ్యమంత్రి పర్యాటక శాఖ మంత్రికి**

**సింహచల దేవస్థానం భక్తుల విషాద మరణానికి దారి తీసిన ఘటనలపై ఫిర్యాదు చేసిన**

**జనసేన నాయకులు పీతల మూర్తి యాదవ్**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 7:** రాష్ట్ర పర్యటన శాఖ ప్రసాద్ పథకం నిధుల దుర్వినియోగం ఫలిఫలితంగా విశాఖ లో సింహాచలం దేవస్థానంలో యాత్రికుల విషాద మరణానికి దారితీసింది,దీని ఫలితంగా అంతర్లీన ప్రాజెక్టు అవకతవకలు మరియు జీవీఎంసీ మరియు దాని అనుబంధ జి 20 మరియు స్మార్ట్ సిటీస్ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై విచారణ చెయ్యాలని,

ప్రభుత్వ ప్రసాద్ పథకానికి సంబంధించి పర్యాటక శాఖ సివిల్ పనుల కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై తక్షణ విచారణను చేపట్టాలనీ,

2025 ఏప్రిల్ 30న ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలం దేవస్థానం విశాఖలొ చందనోస్తవం పండుగ నిర్వహించిందని మరియు ఆ పండుగ సమయంలో ప్రసాద్ పథకం (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు స్పిర్చువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇటీవల నిర్మించిన రిటైనింగ్ వాల్ కూలిపోవడం వల్ల ఒక పెద్ద విషాదం సంభవించిన ఘటనలపై వివరాలను తెలియజేస్తూ నిర్వహించిన మీడియా సమావేశంలో మూర్తి యాదవ్ మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు ముఖ్యంగా

సింహాచలం చందనోత్సవం సమయములో గోడకూలి 7 మంది అమాయక యాత్రికులు ప్రాణాలు కోల్పోయారని మరియు అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని,

అధికారిక అనుమతులు లేకుండా మరియు ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఉల్లంఘించి నిర్మాణం నిర్మించబడినదని,

అధికారిక అనుమతి లేకుండా లేదా సాంప్రదాయ ఆగమశాస్త్ర నిపుణులతో తగిన సంప్రదింపులు లేకుండా మౌఖిక సూచనల ఆధారంగా మోసపూరిత పద్ధతిలో పని అమలు జరిగిందనీ,

కేంద్ర ప్రభుత్వ నిధులతో పర్యాటక శాఖ ప్రసాద్ పథకం కింద అక్రమ పనులు నిర్వహించిన పర్యాటక శాఖ అధికారులు వారి అవకతవకలను కనుగొనడానికి సి వి సి స్థాయిలో వివిక్త విచారణ జరపాలి.భాద్యులు ను నిర్ధారించాలని మరియు ఈ ప్రాజెక్టులో కోట్లాది రూపాయలకు పైగా డబ్బు నష్టం జరిగినందున బాధ్యుల నుండి డబ్బు నష్టాన్ని వసూలు చేయడంతో పాటు క్రమశిక్షణా మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

విశాఖ లొ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ కూడా యాత్రి నివాస్‌లో కేవలం పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ కోసం 8.6 కోట్ల నుండి 13.5 కోట్లకు సవరించిన అంచనా మార్పులను చేసింది...చేసినప్పటికి ప్రస్తుతానికి ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు అరకు లోయలోని అనంతగిరి రిసార్ట్‌లలో మరియు అరకులోని టైడా జంగిల్ బెల్స్ వంటి అనేక ప్రదేశాలలో 10 కోట్ల సవరించిన అంచనాలు కూడా 5-10 కోట్ల వరకు సవరించిన అంచనాలు..

అధికారులు మరియు కాంట్రాక్టర్లు స్వంత లాభాలు మరియు ప్రభుత్వ ఖజానాకు నష్టం కోసం మోసపూరితంగా పెంచబడ్డాయి.అంటూ

రుషికొండ పునరాభివృద్ధి పర్యాటక ప్రాజెక్టులో నిర్మాణ అంచనా విలువ 210 కోట్లు నుండి 485 కోట్లకు పెంచేసారనీ,

పర్యావరణ ఉల్లంఘనలు మరియు కోర్టు ధిక్కారంతో నిలిచిపోయిందని

పర్యాటకం మరియు ప్రసాద్ పథకం రెండింటి యొక్క సవరించిన అంచనా కార్యకలాపాల మొత్తం పనుల్లో ఒకే టూరిజం అధికారుల బృందం పాలుపంచుకుందనీ,

జీవీఎంసీ లొ జి 20 సమ్మిట్ పనులో దాదాపు 150 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.స్మార్ట్ సిటీ అభివృద్ధికి కేటాయించిన వందల కోట్ల రూపాయలు పనుల్లో అక్రమాలు అవినీతి జరిగింది

ఈ పనులలో దేనిపైనా నేటికీ నాణ్యతా తనిఖీలు జరగకపోవడం గమనించదగ్గ విషయమని,

ప్రజాధనం తీవ్రంగా ప్రభావితమవుతున్నందున ఈ విచారణ పూర్తయ్యే వరకు తదుపరి నిధులు విడుదలకు అనుమతి ఇవ్వబడకుండా చూడాలి మరియు

విచారణ పెండింగ్‌లో ఉన్న పనులు కు చెల్లింపులు వాటి బిల్లులను నిలిపివెయ్యాలని కోరుతూ వీటి అన్నిటిపై చర్యలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతన్నట్లు జనసేన నాయకుల మూర్తి యాదవ్ తెలియజేశారు.

## ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి..

- డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

**కురుపాం / కొమరాడ,పెన్ పవర్, మే -6:** క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. కె.ఆర్.బి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి ఆశాడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రిలో మరియు క్షేత్ర స్థాయిలో వైద్య సేవలపై ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. ఆశాడే అజెండా అంశాలపై సమీక్షించారు.ఐదేళ్ల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గట్టుగా వారి ఎదుగుదల తీరును గమనించాలని,ఏవైనా లోపాలను,వ్యాదులను గుర్తిస్తే జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి(డిఈఐసి) రిఫర్ చేయాలన్నారు.ఇవ్వబడిన ఐఈసితో గర్భిణీలు,బాలింతలకు ఆరోగ్య సూత్రాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గిరిశిఖర గర్భిణీలను కాన్పు తేదీకి నెల ముందుగానే వసతి గృహంలో(వైటిసి) చేర్చాలన్నారు. ఇ-ఆశా యాప్ లో కొత్తగా పొందు పర్చబడిన సర్వే రికార్డ్స్ పై పునఃచరణ చేశారు.సర్వే వివరాలు పక్కగా నివేదించాలన్నారు.గ్రామాల్లో ఫీవర్ సర్వే ద్వారా జ్వరాలను సకాలంలో గుర్తించాలన్నారు. ఎన్సీడీ సర్వే పారదర్శకంగా చేపట్టి దీర్ఘకాలిక రోగులను గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా బి.శామ్యూల్,డా గణేష్ పట్నాయక్,డెమో సన్యాసిరావు,సిహెచ్ఓ బంగారుబాబు,సిసి శ్రీనివాసరావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రసాయనాలతో మగ్గిన పళ్ళు అమ్మకాలను నిషేదించాలి...!

- జిల్లాలో విరివిగా రసాయనాలతో మగ్గిన పళ్ళు అమ్మకాలు
- రోగాలకు గురవుతున్న ప్రజలు.
- ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి
- చర్యలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, మే -06..** పార్వతీపురం మన్యం జిల్లాలో రసాయనాలతో మగ్గిన పళ్ళు అమ్మకాలు నిషేధించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతిపురం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు మాట్లాడుతూ పార్వతీపురం మండలం జిల్లాలోని పార్వతీపురం, సాలూరు, పాలకొండ, వీరఘట్టం తదితర పట్టణాలతోపాటు ఆయా మండల కేంద్రాలలో విరివిగా రసాయనాలతో మగ్గించిన పళ్ళు అమ్మకాలు జరుగుతున్నాయి అన్నారు. రసాయనాలు లేకుండా మగ్గించే పళ్ళు దొరకడం జిల్లాలో కష్టంగా ఉందన్నారు. కార్బైట్ లాంటి ప్రమాదకర రసాయనాలతో కాయల్ని రంగు వచ్చే పళ్ళుగా మగ్గించి అమ్మకాలు చేస్తున్నారన్నారు. సంబంధిత శాఖ అధికారుల తనిఖీలు, నియంత్రణ లేకపోవడంతో వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్నారు. ఆయా రసాయనాలతో మగ్గించిన పళ్ళు తిన్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలున్నాయన్నారు. క్యాన్సర్ వంటి భయంకర రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. అయినప్పటికీ సంబంధించిన శాఖాధికారుల్లో చలనం లేదన్నారు. అరటి పళ్ళు మొదలుకొని యాపిల్, మామిడి తదితర పళ్ళని రసాయనాలతో మగ్గించి మార్కెట్లో యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మామిడిపల్లి సీజన్ కావడంతో రసాయనాలతో మగ్గించిన పళ్ళను ప్రజలు తప్పనిసరిగా తినాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మార్కెట్లో ఏ పళ్ళు కొందామన్న రసాయనాలతో తగ్గించినవే ఉంటున్నాయన్నారు. వీటిపై సంబంధిత అధికారులు తప చర్యలు చేపట్టాలని కోరారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు రసాయనాలు మగ్గించిన పళ్ళు తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్లో విరివిగా తనిఖీలు నిర్వహించి, రసాయనాలతో మగ్గించే పళ్ళు అమ్మకాలను జిల్లాలో నిషేధించాలని కోరారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు కూడా రసాయనాలతో మగ్గిన పల్లె తినాల్సి వస్తుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమం తన పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

# అమరావతి బాధ్యత ఆర్కేకే

**విజయవాడ , మే 6, పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అమరావతివిషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అన్న దానిపై వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తాను వ్యతిరేకించిన అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పెద్ద దెబ్బ. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సైతం సమ్మతించారు. తాను వ్యతిరేకించినా అమరావతి రాజధానిగా ఎంపిక ఆగదని అంచనాకు వచ్చారు. అమరావతిని వ్యతిరేకిస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యే గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి సేవలను వినియోగించుకున్నారు. అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు రైతులు. కానీ అక్కడక్కడ కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటువంటి వారిని కూడా తీసుకొని



ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేయించేవారు. కోర్టు నుంచి వ్యతిరేక తీర్పులు వచ్చేవి. దీంతో దానిపై విస్తృతంగా ప్రచారం చేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. సోషల్ మీడియా వేదికగా విషం ప్రయత్నం చేసేది. అప్పట్లో ఇది రాజకీయంగా బాగా వర్కవుట్ అయ్యింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను అనుసరించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో మంగళగిరినుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. బీసీ ప్రయోగం చేస్తూ కాండ్రు కమల అనే మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. కానీ నారా లోకేష్ 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. కొద్ది రోజులకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రచారం చేశారు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. అయితే ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి కొత్త నిర్ణయం తీసుకున్నారు. తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయించుకున్న జగన్ ప్రకటనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల పై విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపలేకుండా పార్లమెంట్లో చట్టం చేయనున్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. అందుకే అమరావతి నిర్మాణంలో అవినీతి, వైఫల్యాలను బయటకు తీసే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికిజగన్ అప్పగించినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి.. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఆళ్ల రామకృష్ణారెడ్డి అవసరం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. అందుకే పిలిచి మరి బాధ్యతలు కట్టబెడుతున్నారు.

# మళ్లీ సిద్ధార్థ సంస్థలకే దేవాదాయ భూములు

## పని చేసిన కులం కార్డు

**విజయవాడ, మే 6, పెన్ పవర్:**
ఏపీలో లీజుల మాటున అన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమవుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు. వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది. ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు. దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు

ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది. దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది. వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# హడావిడి పనులే కారణం

# నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిటీ

**విశాఖపట్టణం, మే 6, పెన్ పవర్:** సింహాచలం అప్పన చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. గత వారం సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులపై గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇరిగేషన్ ఇంజనీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఐజీ ఆకే రవికృష్ణలతో కూడిన కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. సింహాచలం దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ , పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ నివేదికను సమర్పించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు సింహాచలంలో భారీ వర్షానికి గోడ కూలిన దుర్ఘటనలో 7గురు భక్తుల మృతి చెందారు. చందనోత్సవానికి ముందు మాస్టర్ ప్లాన్‌లో లేని గోడను ఆలయ అధికారులు నిర్మించారు. కొండ ప్రాంతంలో ఎలాంటి పైల్ ఫౌండేషన్ లేకుండా రెండు అడుగుల వెడల్పుతో 70 అడుగుల పొడవున గోడను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్టు నివేదికలో వివరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ లో భాగంగా గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని, దీనిపై ఎలాంటి డిజైన్లు లేవని వివరించారు. గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు, కనీసం పునాది కూడా లేకుండా నిర్మించేశారని ప్రాథమిక నివేదికలో కమిషన్‌లో వివరించింది. గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని కమిషన్ పేర్కొంది. విశాఖ సీపీ సహా వివిధ శాఖలకు చెందిన సాక్షుల నుంచి స్టేట్మెంట్లు నమోదు చేసిన త్రిసభ్య కమిటీ ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ రావులు ప్రమాదానికి బాధ్యులని వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

**మృతదేహాలపై బంగారం మాయం**

విశాఖపట్నంలో సింహాచలం అప్పన్న దేవస్థానంలో చందనోత్సవం రోజు (ఏప్రిల్ 30న) గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి మృతదేహాలపై బంగారం కనిపించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. వారి ఒంటిపై ఉండాల్సిన బంగారం కనిపించకుండా పోయిందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం పోలీసులు స్పందించారు. సింహాచలం చందనోత్సవం లో గోడ కూలి మృతి చెందిన మృతదేహాల పై ఉన్న బంగారం పోయింది అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. చనిపోయిన వారి ఆభరణాలు తమ బంధువులు స్వయంగా అప్పగించినట్లు తెలిపారు. తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను సిమెంట్ రాళ్ల కింద నుంచి వెలికి తీసిన తర్వాత సింహాచలం ఘటన జరిగిన చోటి నుంచి అంబులెన్సుల్లో విశాఖపట్నంలోని %ఖ+ఎ%కు తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల కల్లా బంధువులకు అప్పగించారు. అయితే సింహాచలం ప్రమాదంలో చనిపోయిన పిళ్లా ఉమామహేశ్వరరావు కుటుంబానికి చెందిన బంగారం మాయమైందని ప్రచారం జరిగింది. భారీగా బంగారం కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు స్పందించారు.. బంగారం అంశంపై క్లారిటీ ఇచ్చారు.

# ఇక రియల్ పరుగులేనా

**విజయవాడ, మే 6, పెన్ పవర్:** ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని%ూ% ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు. రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా%ూ% ప్రస్తుతం పునర్ధరణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు%ూ% డెవలపర్లు, ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. అమరావతి నిర్మాణం పునఃప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణంతో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు%ూ% ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారుఅమరావతిలో పెట్టుబడి పెట్టాలంటే అంతకుముందు ఇన్వెస్టర్లలో అనిశ్చితి నెలకొని ఉండేది. ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులు పెరుగుతాయన్న భరోసా ఉండాలి. గతంలో లేకుండేది. ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. పెట్టుబడిదారుల కార్యకలాపాలు పెరగడంతో వచ్చే ఆరు నెలల్లో భూముల ధరలు 15-20 శాతం పెరుగుతాయని ఆశించవచ్చు" అని శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన కు చెందిన హను రెడ్డి రియల్టర్ జీవీ జగదీష్ ప్రకారం%ూ%. "ఈ ప్రాంతంలో సగటు భూమి రేట్లు చదరపు గజానికి రూ .25,000 రూ .30,000 మధ్య ఉన్నాయి. నిర్మాణ ప్రాపర్టీ ధరలు చదరపు అడుగుకు రూ .4,000 వరకు ఉన్నాయి. స్థలాన్ని బట్టి భూముల ధరలు మారుతుంటాయి. శివార్లలోని వ్యవసాయ ప్లాట్ల ధర ఎకరానికి రూ.2-3 కోట్లుగా ఉంది. కీలకమైన గ్రోత్ కారిడార్ అయిన అమరావతి-గుంటూరు బెల్ట్ లో ప్రధాన భూమి ధర ఎకరాకు రూ.5-10 కోట్ల వరకు ఉంది" అని వివరించారు. "ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడుల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అమరావతి కోసం ప్రభుత్వ సిద్ధం చేసిన రోడ్ మ్యాప్ ను స్థిరంగా అమలు చేస్తే పెట్టుబడి దారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు. 2014 లో రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని నిర్ణయించబడింది. యూకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. విజయవాడ-గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించింది.

# 25 లక్షలకు బేరం కుదుర్చుకొని 2 లక్షలే ఇచ్చారు

## కత్తి పోటుకు ఓ రేటు...

### వీరయ్య చౌదరి హత్య కేసులో ట్విస్టులు

**ఒంగోలు, మే 6, పెన్ పవర్:** ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో అనేక ట్విస్ట్ లు వెలుగు చూస్తున్నాయి. గత నెల 22వ తేదీన వీరయ్య చౌదరి హత్య జరిగినప్పటికీ ఇప్పటి వరకూ నిందితుల అరెస్ట్ అనేది అధికారికంగా జరగకపోవడంపై టీడీపీ నేతలు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి వచ్చి ఆదేశాలు ఇచ్చినా ఈ నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్నారు. అయితే నిందితులు చాలా తెలివిగా వ్యవహరించి ఏ మాత్రం ఆధారాలు లభించకుండా తప్పించుకు వెళ్లారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కొందరు నిందితులు ఈ కేసులో వారంతట వారే పోలీసుల ఎదుట లొంగిపోయారని చెబుతున్నప్పటికీ ఇంకా అధికారికంగా పోలీసులు ప్రకటించలేదు. ఈ నెల 8వ తేదీన వీరయ్య చౌదరి పెద్ద కర్మ జరుగుతుందని, ఈ లోగానైనా అరెస్ట్ చేస్తారా? లేదా? అని సోషల్ మీడియాలో ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు హత్యకు సూత్ర ధారి ఎవరనేది తెలిసినా అతనని కూడా ఇంత వరకూ పట్టుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దర్యాప్తు కొలిక్కి వస్తుందని పోలీసులు చెబుతున్నా ఆధారాలు లేకండా హడావిడిగా కేసును ముగించామని చెబితే అది రేపు న్యాయస్థానాల్లో నిలబడదని పోలీసు అధికారులు చెబుతున్నారు. అందుకోసమే వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా తాము విచారించి, అందుకు అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నామని చెబుతున్నారు. మరొక వైపు వీరయ్య చౌదరి లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసు బృందాలను కూడా ఎప్పటికప్పుడు మారుస్తూ విషయాలు బయటకు పొక్కకుండా పోలీసు ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటున్నారు. లేకుంటే నిందితులు జాగ్రత్త పడతారని భావిస్తున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో కీలక సూత్రధారి వినోద్ కు సురేష్ ఇరవై ఐదు లక్షల రూపాయలు చెల్లించడాని, అయితే సుపారీ గ్యాంగ్ కు మాత్రం వినోద్ ఇప్పటి వరకూ రెండు లక్షలు మాత్రమే చెల్లించారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మరో కీలకమైన నిందితుడు పరారీలో ఉన్నాడని, అతను దొరికితే కాని ఆధారాలతో పాటు వాంగ్మూలం కూడా లభించదనిచెబుతున్నారు. పోటు పోటుకు ఇంత మొత్తం చెల్లిస్తామని చెప్పడంతోనే వీరయ్య చౌదరిని దారుణంగా హత్య చేశారని తర్వాత సుపారీ గ్యాంగ్ కు రెండులక్షలతోనే సరిపెట్టారన్న వార్తలు వస్తున్నాయి. మరి పోలీసు అధికారులు అజ్ఞాతంలోకి వెళ్లిన నిందితులను బయటకు తీసుకు వచ్చి విచారణ చేస్తే తప్ప అసలు వాస్తవాలు బయటకు రావని అంటున్నారు.

# మూడేళ్ల ముందు టిక్కెట్లా...

**అనంతపురం, మే 6, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రయోగాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ ఎప్పుడూ స్ట్రాంగ్ గా ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో జగన్ అతి విశ్వాసంతో చేసిన ప్రయోగం వికటించింది. అది టీడీపీకి వరంగా మారింది. 2019 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికయ్యారు. అయితే ఆమెకు 2024 టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల్లో తలెత్తిన విభేదాల కారణంగా జొన్నలగడ్డ పద్మావతిని పక్కన పెట్టాల్సి వచ్చింది. అదే సమయంలో 2024 ఎన్నికల్లో ఆమెను కాదని శింగనమల నియోజకవర్గం టిక్కెట్ ను వీరాంజనేయులుకు ఇచ్చారు. ఆయన టిప్పర్ డ్రైవర్ గా ఉన్నప్పటికీ జగన్ తన బొమ్మతో నైనా వీరాంజనేయులు గెలుస్తారన్న నమ్మకంతో టిక్కెట్ ఇచ్చారు. వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్ అని, చంద్రబాబు ఏ టిప్పర్ డ్రైవర్ కైనా ఇచ్చాడా? అంటూ రాష్ట్రమంతటా ఎన్నికల ప్రచారంలో జగన్ పెద్దయెత్తున ప్రచారం చేశారు. తాను పేదల పక్షపాతినని, పార్టీ కోసం కష్టపడిన వారికి టిక్కెట్లు ఇస్తామని, అదే సమయంలో అన్ని సామాజికవర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా డబ్బును చూడనని, కేవలం చట్ట సభలకు తీసుకెళ్లి వారి గొంతును వినిపించడమే లక్ష్యమని బిల్డప్ ఇచ్చారు. అయితే వీరాంజనేయులు గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిపై వైసీపీ అభ్యర్థి ఎం. వీరాంజనేయులు దాదాపు ఆరువేల పై చిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు వీరాంజనేయులు పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేయలేకపోతున్నారు. మరో పథకం జూన్ 12 గ్రాండ్ లాంచ్ శైలజానాథ్ కే టిక్కెట్... అయితే వీరాంజనేయులు స్థానంలో తిరిగి జొన్నలగడ్డ పద్మావతిని తీసుకువస్తారని భావించినా ఇప్పుడు కాంగ్రెస్ నుంచి సాకే శైలజానాథ్ పార్టీలో చేరడంతో ఆయనకు శింగనమల నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారు. సాకే శైలజనాథ్ కు మంచి పేరు ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు. ఆయనకంటూ సొంత వర్గం అంటూ ఉంది. అందుకే జొన్నలగడ్డను, వీరాంజనేయులును పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో సాకే శైలజానాథ్ కు టిక్కెట్ హామీ జగన్ ఇచ్చేశారంటున్నారు. ఆయనైతే గెలుపు సులువవుతుందన్న నమ్మకంతో జగన్ శైలజానాథ్ కు పార్టీలో కూడా కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారంటున్నారు. ఇక అనేక నియోజకవర్గాల్లో ప్రయోగాలకు దూరంగా ఉండాలని జగన్ డిసైడ్ అయినట్లు తెలిసింది. పాత నేతలతో పాటు నియోజకవర్గాల్లో క్యాడర్ తో టచ్ లో ఉన్న నేతలకు అక్కడే టిక్కెట్లు ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తన బొమ్మ పనిచేయదని భావించిన జగన్ నియోజకవర్గాల వారీగా ముందు నుంచే అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఎన్నికలకు మూడేళ్లకు ముందుగానే ప్రకటిస్తే జనంలోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయగలరన్న విశ్వాసంతో జగన్ ఉన్నారు. శింగనమల వంటి నియోజకవర్గాలు మాత్రమే కాకుండా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మారచిన వారిని కూడా వారి పాత స్థానాలకు పంపేయోచనలో జగన్ ఉన్నారని తెలిసింది.

## హెట్ మేయర్‌పై వేటు.. ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లకు వెస్టిండీస్ జట్టు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** మే 21 నుంచి ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు మంగళవారం (మే 6) తమ జట్టును ప్రకటించింది. దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని విండీస్ క్రికెట్ బోర్డు ఇప్పటి నుంచే మంచి జట్టును సిద్ధం చేసే పనిలో ఉంది. ఈ స్క్వాడ్ లో భాగంగా ఎక్కువగా కుర్రాలకే అవకాశం కల్పించింది. షాయ్ హెూప్ కెప్టెన్‌గా కొనసాగుతాడు. 18 ఏళ్ల జ్యువెల్ ఆండ్రూ తిరిగి విండీస్ జట్టులో స్థాన సంపాదించాడు. వన్డే అరంగేట్రంలోనే సెంచరీ చేసిన అమీర్ జాంగూ కూడా జట్టులోకి వచ్చాడు. ఈ స్క్వాడ్ లో ఆశ్చర్యకరంగా విండీస్ స్టార్ బ్యాటర్ షిమ్రాన్ హెట్మైర్ పేరు లేదు. హెట్మైర్ ఇటీవలే పేలవ ఫామ్ లో ఉండడమే దీనికి కారణం. గత కొంతకాలంగా ఈ పవర్ హిట్టర్ ఫామ్ దిగజారుతూ వస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లోనూ ఘోరంగా విఫలమవుతున్నాడు. బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్ ఓపెనర్లుగా రావడం ఖాయంగా మారింది. కీసీ కార్టీ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. హెూప్, రోస్టన్ చేజ్, జస్టిన్ గ్రీవ్స్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ మిడిల్, లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. అల్జారి జోసెఫ్ పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తారు. షమర్ జోసెఫ్, మాథ్యూ ఫోర్డ్ ఫాస్ట్ బౌలర్లుగా ఎంపికయ్యారు. గుడాకేష్ మోటీ విండీస్ స్క్వాడ్ లో ఏకైక ఫ్రంట్‌లైన్ స్పిన్నర్.

ఐర్లాండ్ పర్యటన మే 21న ప్రారంభమవుతుంది. మే 23, 25 తేదీల్లో వరుసగా రెండు, మూడు వన్డేలు జరగనున్నాయి. మే 29 నుండి జూన్ 2 వరకు ఇంగ్లాండ్‌లో మూడు మ్యాచ్‌లు జరుగుతాయి. వన్డేలు ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ తో వెస్టిండీస్ వెస్టిండీస్ ఐదు టీ20 మ్యాచ్ లు ఆడనుంది. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న రూథర్‌ఫోర్డ్, షెపర్డ్ త్వరలోనే విండీస్ జట్టులో చేరనున్నారు. కెప్టెన్ హెూప్, జోసెఫ్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడుతున్నారు. ఈ లీగ్ మే 18 నాటికి పూర్తవుతుంది.

**వెస్టిండీస్ వన్డే జట్టు:**
షాయ్ హెూప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, అల్జారి జోసెఫ్, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్

## ఐపీఎల్ 2025: వదులుకున్నోళ్లు.. అదరగొడుతున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ కొత్త సీజన్ ఆరంభం అవుతుంటే.. వేలం కంటే ముందు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే ప్రక్రియ జరుగుతుంది. అందులో కొందరు ఆటగాళ్లను ఎంచుకుని మిగతా వాళ్లను వదిలేస్తుంటారు. కొందరు ఆటగాళ్లు తమకు తాముగా వేలంలోకి వెళ్తుంటారు. అలా ఈ సీజన్‌లో వేరే జట్లకు వెళ్లిన ఆటగాళ్లు దాదాపు అందరూ అదరగొడుతున్నారు.

**బట్లర్‌ని వదలుకుని...**
తమ ఆటగాళ్లను వదులుకున్నందుకు ఇప్పుడు అత్యంత విచారం వ్యక్తం చేయాల్సిన స్థితిలో ఉన్న జట్టు ఏదంటే రాజస్థాన్ రాయల్స్ అనే చెప్పాలి. రిటెన్షన్ సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక ఎక్కువ నష్టపోయింది ఆ జట్టే అని చెప్పాలి. ఎన్నో ఏళ్ల పాటు రాజస్థాన్ రాయల్స్‌లో అంతర్భాగంగా ఉంటూ ప్రతి సీజన్లో నిలకడగా రాణించిన ఆటగాడు జోస్ బట్లర్ . తన ఓపెనింగ్ భాగస్వాములుగా ఎవరున్నా సరే.. ఒక ఎండ్‌లో బట్లర్ అదరగొట్టేవాడు. అవసరానికి తగ్గట్లు కొన్నిసార్లు అతను మూడో స్థానంలో కూడా ఆడి రాణించాడు. గత సీజన్లో కూడా రాజస్థాన్ తరఫున 11 మ్యాచ్‌లు ఆడి రెండు శతకాలు సహా 359 పరుగులు సాధించాడు. అయినా అతణ్ని వదిలేసిందా జట్టు. ఈ సీజన్లో గుజరాత్ టైటాన్స్ సొంతమైన బట్లర్.. అద్భుత బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. గత సీజన్లను మించిన నిలకడతో 10 మ్యాచ్‌ల్లో 78.33 సగటుతో 470 పరుగులు చేశాడు. ఓపెనింగ్‌లో శుభ్‌మన్ గిల్, సుదర్శన్ బలమైన పునాది వేస్తుంటే.. తర్వాత బట్లర్ అందుకుంటున్నాడు. ఈ సీజన్లో గుజరాత్ నిలకడగా టాప్-3లో కొనసాగుతోందంటే అందులో బట్లర్ పాత్ర కీలకం. రాజస్థాన్ తరఫున పెద్దగా ఆకట్టుకోలేకపోయిన దేవ్‌దత్ పడిక్కల్ సైతం బెంగళూరు తరఫున నిలకడగా రాణిస్తున్నాడు. అతను భారీ స్కోర్లు చేయకపోయినా కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. పడిక్కల్ 10 మ్యాచ్‌ల్లో 247 పరుగులు సాధించాడు.

**ఇటు బౌల్ట్.. అటు చాహల్**
ఇక గత సీజన్ వరకు రాజస్థాన్‌తో ఉండి మళ్లీ తన పాత జట్టు ముంబయికి వచ్చేసిన పేస్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ సైతం గొప్పగా బౌలింగ్ చేస్తున్నాడు. ఈ సీజన్లో అతను 11 మ్యాచ్‌ల్లో 21 సగటుతో 16 వికెట్లు పడగొట్టి టాప్ బౌలర్ల లిస్టులో కొనసాగుతున్నాడు. ముంబయి మళ్లీ బౌలింగ్‌లో బలం పుంజుకోవడానికి బౌల్టే ప్రధాన కారణం. రాజస్థాన్ తరఫున కూడా అతను మెరుగైన ప్రదర్శనే చేశాడు కానీ.. ముంబయి జట్టులోకి వచ్చాక పతాక స్థాయిని అందుకున్నాడు. రాయల్స్ జట్టులో చాలా ఏళ్ల పాటు కీలక బౌలర్‌గా ఉన్న యుజ్వేంద్ర చాహల్ సైతం ఈ సీజన్లో ఆ జట్టుకు దూరమయ్యాడు. పంజాబ్ అతణ్ని ఎంచుకుంది. అతను వేలంలో రూ.18 కోట్ల రేటు పలికాడు. ఆరంభ మ్యాచ్‌ల్లో చాహల్ అంత గొప్పగా రాణించలేదు కానీ.. సీజన్ మధ్యలో పిచ్‌లు మారడంతో మళ్లీ తన స్పిన్ మాయాజాలం చూస్తున్నాం. కోల్‌కతాతో స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో 4 వికెట్లతో అదరగొట్టి జట్టును గెలిపించాడు. చెన్నైపై ఏకంగా హ్యాట్రిక్ సహా ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీశాడు. ఆర్సీబీపైనా జట్టుకు విజయాన్నందించాడు.

**అతడి రాకతో అద్భుతం**
పంజాబ్ జట్టు కూడా మరో టీం నుంచి వచ్చిన ఆటగాడి వల్ల బాగా ప్రయోజనం పొందింది. అతనెవరో కాదు.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ . గత సీజన్లో అతను కోల్‌కతాకు కప్పు అందించాడు. కానీ మేనేజ్మెంట్‌తో విభేదాలు వచ్చాయా.. లేక ఎక్కువ రేటు కోసం వేలంలోకి వచ్చాడా తెలియదు కానీ.. రూ.26.75 కోట్ల భారీ రేటుకు పంజాబ్ సొంతమైన శ్రేయస్.. ఆ రేటుకు పూర్తి న్యాయం చేస్తున్నాడు. శ్రేయస్ కెప్టెన్ కావడంతో పంజాబ్ ఆట ఒక్కసారిగా మారిపోయింది. గత 11 ఏళ్లలో సాధ్యం కాని విధంగా 14కు మించి పాయింట్లు సాధించి.. ప్లేఆఫ్స్ దిశగా దూసుకెళ్తోంది పంజాబ్. బ్యాటర్‌గా అదరగొడుతూ, కెప్టెన్‌గా జట్టును సమర్థంగా నడిపిస్తూ పంజాబ్ రాత మార్చేశాడు శ్రేయస్. ఈ సీజన్లో ఇప్పటికే అతను 400కు పైగా పరుగులు సాధించాడు. అందులో నాలుగు అర్ధశతకాలున్నాయి.

**సాల్ట్.. అలవాటైన ఆటతో...**
కోల్‌కతా మిస్ చేసుకున్న మరో ఆటగాడు ఫిల్ సాల్ట్ కేకేఆర్‌కు ఓపెనింగ్‌లో బలమైన ఆటగాడిగా ఉంటూ గత ఏడాది కప్పు గెలవడంలో కీలకంగా మారిన సాల్ట్.. ఈసారి బెంగళూరుకు మారాడు. అటు కోల్‌కతా ఓపెనింగ్‌లో బలహీనపడగా.. ఇటు ఆర్సీబీ ఆ విషయంలో బలపడింది. కోహ్లితో కలిసి జట్టుకు కొన్ని మ్యాచ్‌ల్లో చక్కటి ఆరంభాలిచ్చాడు సాల్ట్. కొంచెం ఆచితూచి ఆడే కోహ్లికి.. సాల్ట్ రూపంలో దూకుడైన భాగస్వామి దొరకడంతో ఆ జట్టుకు ఓపెనింగ్‌లో తిరుగులేకపోయింది. సాల్ట్ మరీ పెద్ద స్కోర్లు చేయకపోయినా దూకుడైన ఆటతో జట్టుకు ఉపయోగపడ్డాడు. 9 మ్యాచ్‌ల్లో 239 పరుగులు చేసిన సాల్ట్.. గాయంతో కొన్ని మ్యాచ్‌ల నుంచి ఆడట్లేదు.

**కేఎల్.. కసిగా**
లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌ను మూడు సీజన్ల పాటు కెప్టెన్‌గా నడిపించాడు కేఎల్ రాహుల్ . తొలి రెండు సీజన్లలో ఆ జట్టు ప్లేఆఫ్స్ కూడా చేరింది. కానీ గత సీజన్లో లీగ్ దశలో నిష్క్రమించింది. ఐతే బ్యాటర్‌గా కేఎల్ మూడు సీజన్లలోనూ సత్తా చాటాడు. గత సీజన్లో మాత్రం జట్టును ముందుకు తీసుకెళ్లలేకపోయాడు. ఐతే సన్‌రైజర్స్‌తో ఒక మ్యాచ్‌లో జట్టు తేలిపోయినందుకు బహిరంగంగా మైదానంలో అందరి ముందూ రాహుల్‌ను తిట్టాడు యజమాని సంజయ్ గోయెంకా. అది తీవ్ర వివాదాస్పదమైంది. కట్ చేస్తే ఈ సీజన్‌కు లఖ్‌నవూను వదిలేశాడు కేఎల్. దిల్లీ అతణ్ని ఎంచుకుంది. కెప్టెన్సీ ఇస్తామన్నా అతనే వద్దనుకున్నాడు. బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా జట్టుకు పెద్ద బలంగా మారాడు. ఎంతో కసిగా ఆడుతూ 9 మ్యాచ్‌ల్లో అతను 371 పరుగులు సాధిచాడు. కొన్ని సీజన్ల నుంచి తడబడుతున్న దిల్లీ.. ఈ సీజన్ తొలి అర్ధభాగంలో దిల్లీ టాప్‌లో దూసుకెళ్లడానికి కేఎల్‌యే ప్రధాన కారణం. ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరేలాగే కనిపిస్తోంది.

**వీళ్లు కూడా...**
గత సీజన్లలో లఖ్‌నవూకు ఆడి.. ఇప్పుడు మరో జట్టు తరఫున సత్తా చాటుతున్న మరో ఆటగాడు కృనాల్ పాండ్య అతను ఆర్సీబీకి ఈ సీజన్లో పెద్ద బలంగా మారాడు. కొన్ని మ్యాచ్‌ల్లో బంతితో సత్తా చాటిన అతను.. దిల్లీపై బ్యాటింగ్‌లోనూ చెలరేగి 73 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు.

ఫిల్ సాల్ట్ రాకతో లాభపడ్డ ఆర్సీబీ.. విల్ జాక్స్ ను దూరం చేసుకుని కొంచెం నష్టపోయింది. అతను ముంబయి జట్టులో బ్యాటుతో బంతితో సత్తా చాటుతున్నాడు. 142 పరుగులు చేయడంతో పాటు 5 వికెట్లు తీశాడు. రెండు మ్యాచ్‌ల్లో ముంబయి విజయానికి తోడ్పడ్డాడు. సన్‌రైజర్స్ తరఫున పెద్దగా రాణించని మార్‌క్రమ్ ప్రస్తుతం లఖ్‌నవూ తరఫున ఆల్‌రౌండ్ ప్రదర్శన (346 పరుగులు, 6 వికెట్లు)తో అదరగొడుతున్నాడు. అబ్దుల్ సమద్ (160 పరుగులు) సైతం కొన్ని విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. బెంగళూరు తరఫున భువనేశ్వర్ (12 వికెట్లు) కూడా నిలకడగా రాణిస్తున్నాడు. గతంలో సన్‌రైజర్స్‌కు ప్రాతినిధ్యం వహించి ఇప్పుడు పంజాబ్‌కు ఆడుతున్న యాన్సెన్ (11 వికెట్లు) సైతం స్థిరంగా సత్తా చాటుతున్నాడు.



ప్రగ్యా జైస్వాల్ తన అందమైన యుగంలో మెరుస్తోంది

## ఎవరికీ తెలియని విషయాలను వెల్లడించిన బచ్చన్ పాప



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న కింగ్‌డమ్ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. తాను హీరోయిన్ అవాలని డిసైడైనప్పుడు పాటలు వింటూ సీన్స్ ను ఊహించుకునేదాన్నని ఎవరికీ తెలియని విషయాన్ని బయటపెట్టింది బచ్చన్ పాప. తాను ఆ పాటలు వినేటప్పుడే తనక్కూడా ఒక రోజు వస్తుందని, ఆ రోజు తనకంటూ సొంత పాటలుంటాయని, కేవలం బీజీఎం మాత్రమే కాకుండా పాటలకు కూడా తాను ప్రాణం పోస్తానని తనకు తెలుసని చెప్పిన తనకు తాను కలలు కనడం లేదని కూడా అప్పుడే తెలుసని, తానేంటో తనకు తెలుసని చెప్పిన భాగ్యశ్రీ హృదయం లోపల లాంటి సాంగ్ ఇచ్చినందుకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ కు థాంక్స్ తెలిపింది. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ పై షూట్ చేసిన ఈ సాంగ్ రీసెంట్ గా రిలీజై అందరి నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. మరీ ముఖ్యంగా సాంగ్ మధ్యలో ఇద్దరి మధ్య వచ్చే డైలాగ్స్ ఆడియన్స్ కు సినిమా కథ గురించి కీలక వివరాలను తెలిసేలా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. ఈ సాంగ్ మొదట్లో విజయ్ దేవరకొండ పేరు సూరి అని, అతను, భాగ్యశ్రీ లవర్స్ గా నటిస్తున్నారని అర్థమవుతుంది. అయితే వీరిద్దరూ ఏదో పెద్ద మిషన్ కోసం కలిసి ఉన్నట్టు తెలుస్తోంది కానీ ఆ మిషన్ ఏంటనేది మాత్రం తెలియడం లేదు. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ డాక్టర్ గా కనిపించగా, సూరి జనాలను చంపే బిజినెస్ లో ఉన్నట్టు తెలుస్తోంది. ఇద్దరూ ఒంటరిగా ఉన్నప్పుడు నిరంతరం దూరంగా ఉంటారు కానీ సాంగ్ అయిపోయే టైమ్ కు ఈ జంట ఒకరినొకరు ప్రేమించుకున్నట్టు అనిపిస్తుంది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అనిరుధ్, అనుమిత పాటను పాడారు. మే 30న రిలీజ్ కానున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ నిర్మిస్తున్నాడు. ఈ సినిమాపై నిర్మాత నాగవంశీ, హీరో విజయ్ దేవరకొండ ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు.



పాతకాలపు చీరలో ఈషా రెబ్బా పాతకాలపు వైబ్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com